కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి : 03 సంచిక : 05 హైదరాబాద్ సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి శుక్రవారం 18 - 04 - 2025 పేజీలు - 12 వేల - 05
Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656





# జైకాతో సీఎం రేవంత్ బృందం చర్చలు

- ♦ ఉన్నత యాజమాన్యంతో సమావేశం
- ♦ హైదరాబాద్‌ను న్యూయార్క్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం
- ♦ అదే మా లక్ష్యం
- ♦ ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్ : రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు,

ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమవ్వే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు.

హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో
# ఐటీ నాలెడ్జ్ హబ్

- ■ 5 లక్షల మంది యువతకు ఉపాధి ప్రభుత్వ లక్ష్యం
- ■ మొదటి దశలో ఏర్పాటు
- ■ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్ లోని పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో AI టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# నివేదిక ఇచ్చిన తర్వాత కూడా

- ♦ కేంద్రం ఎందుకు స్పందించటం లేదు
- ♦ హెచ్‌సీయూ భూముల్లో అర్ధరాత్రి బుల్డోజర్లు
- ♦ అయినా రేవంత్ సర్కార్‌ను కాపాడుతున్న ప్రధాని మోడీ
- ♦ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు




హైదరాబాద్ : సెంట్రల్ యూనివర్సిటీ లో వేలాది చెట్లను నరికేశారని అక్కడ ఉన్న జంతువులకు నిలువ నీడ లేకుండా చేశారని, బడా ఆర్థిక మోసం జరిగిందని సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.

గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హెచ్.సి.యూ భూముల్లో అర్ధరాత్రి బుల్డోజర్లను పంపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆగమాగం చేసిందని ప్రవచనాలు చెప్పిన మోడీ, రాజ్యాంగాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడడానికి ఎందుకు ఆరాటపడుతున్నారని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో లేదంటే కేంద్ర సంస్థలతో రేవంత్ ప్రభుత్వ అక్రమాలపై విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆనాడు సిబిఐని కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తే ఈనాడు ఈడిని బిజెపి విచ్చలవిడిగా వాడుతుందని విమర్శించారు. ఈ దేశంలో ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చిందే ఇందిరా గాంధీ అన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన, ఎజెండా తమకు ఎంత మాత్రం లేదన్నారు.౯

ంవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులతో ప్రజల్లోనే తిరుగుబాటు వస్తుందన్నారు. రేవంత్ ప్రైవేటు సైన్యం లాగా పనిచేస్తున్న కొంతమంది పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని కేటీఆర్ హెచ్చరించారు.

# దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్ పై అక్రమ కేసులు

- ♦ రాహుల్ ని చూసి ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భయపడుతున్నది
- ♦ దేశవ్యాప్తంగా ఈవీ మిషన్లు కాదు,
  బ్యాలెట్ పేపర్ కావాలన్న ఏఐసీసీ ప్లీనరీ నిర్ణయానికి బిజెపి భయపడుతున్నది
- ♦ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్ ను గెలిపించుకుంటారు
- ♦ దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉన్నారు.
- ♦ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : ఏఐసిసి అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెట్టి దేశవ్యాప్తంగా కులగణన జరగకుండా అడ్డుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ చూస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులోహా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లనుహా ఛార్జ్ షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారంహా బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట టీపీసీసీహా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిహా భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఏఐసిసి ప్లీనరీ సమావేశంలో ఏఐసిసి అగ్ర నేతలు రాహుల్ గాంధీ,హా మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలను చూసి కేంద్రంలో ఉన్న బిజెపి, ప్రధాని మోడీ భయపడుతున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి 56 శాతం బీసీలు ఉన్నారని, మిగతా వర్గాల సమాచారాన్ని కూడా లెక్కలతో సహా ప్రకటించి, ఎవరి దగ్గర ఆస్తులు, వనరులు ఉన్నాయో, ఏ వనరులు ఎవరికి పంచాలనేది లెక్కల ద్వారా స్పష్టంగా చెప్పడమే కాకుండా అమలు చేయబోతున్న ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్న రాహుల్ గాంధీ పిలుపుకు మోడీ భయపడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కులగణన సర్వే దేశవ్యాప్తంగా చేయాలంటే ప్రధాని మోడీ స్నేహితులైన అంబానీ ఆదానీలకు దోచి పెడుతున్న దేశ సంపద, వనరులు ఇక ముందు తాడిత, పీడిత, అణగారిన వర్గాలకు చెందిన దేశ ప్రజలందరికీ పంచాల్సి వస్తేదేమో..?హా ఆ పరిస్థితి వస్తే కార్పొరేట్ సంస్థలతో బతుకుతున్న బిజెపి భవిష్యత్తు ఏమవుతుందో అన్న భయం పట్టుకొని, దేశంలో కుల గణన జరగకుండా అడ్డుకోవడానికి చేసిన కుట్రలో భాగంగానే ఏఐసిసి అగ్రనేతలు రాహుల్, సోనియాలపై అక్రమ కేసులు పెట్టారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. అదే విధంగా ఎఐసిసి ప్లీనరీలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దేశవ్యాప్తంగా ఈవీమిషన్లు కాదు, బ్యాలెట్ పేపర్ కావాలని అడిగారని గుర్తు చేశారు. దేశంలో




బ్యాలెట్ పేపర్ లేకుండా ఈవీ మిషన్ల ద్వారా చేస్తున్న కుట్రల వల్ల సామాన్యులందరికీ ప్రజాస్వామ్యంపై నమ్మకం పోతున్నదని, ఆ నమ్మకాన్ని కలిగించడం కోసం బ్యాలెట్ పేపర్లో తిరిగి తీసుకురావాలని ఎఐసిసి ప్లీనరీలో తీసుకున్న నిర్ణయానికి మోడీ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో గుజరాత్ కు వస్తున్నాం కాచుకో నరేంద్ర మోడీ అని రాహుల్ చేసిన సవాల్ కు బిజెపి నాయకులు, ప్రధాని మోడీ భయపడి రాహుల్ గాంధీని అడ్డుకోవడానికి చేసిన కుట్రలో భాగంగానే అక్రమ కేసులను పెట్టి ఈ.డిహా విచారణ పేరిట వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

# పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే..!

## తిరుమలాయపాలెం,



హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు.

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.



## ఈడి సమన్లు రాజకీయ ప్రతీకార చర్య

న్యూఢిల్లీ :ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) సమన్లు రాజకీయ ప్రతీకార చర్యగా వ్యాపారవేత్త, ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతుకలను అణచివేసేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. గురువారం కూడా ఆయన విచారణకు హాజరయ్యారు. వరుసగా మూడవ రోజు విచారణ కోసం ఈడి కార్యాలయానికి చేరుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. బిజెపియేతర పార్టీల నేతలు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడి నిష్పాక్షిత ఏముందని ప్రశ్నించారు. అన్యాయంపై తన పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేశారు. తనను ఒత్తిడికి గురిచేసినా, వేధించినా కుంగిపోనని, అంతే బలంగా ఎదుగుతానని అన్నారు.

ప్రజల బలం తనకు ఉందని అన్నారు. ప్రజల తరపున, వారికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటానని, తనని ఎవరూ ఆపలేరని అన్నారు. గురుగ్రామ్ భూమి కేసులో రాబర్ట్‌వాద్రాకు ఈడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. విచారణ కొనసాగుతోందని, తాను 2019లో సమాధానం ఇచ్చిన ప్రశ్నలనే తిరిగి అడిగారని అన్నారు. తప్పు చేసినట్లు ఆధారాలు లేవని,

ఈ కేసులో బిజెపి ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖతార్ తనకు రెండుసార్లు క్లీన్‌చిట్ ఇచ్చారని అన్నారు. మళ్లీ సమన్లతో వేధిస్తున్నారని అన్నారు.

## పనికి మాలిన హార్వర్డ్ ప్రముఖ వర్సిటీపై ట్రంప్ ఫైర్



వాషింగ్టన్ : హార్వర్డ్ వర్సిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ బాపతు అని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. హార్వార్డ్ ఓ జోక్ అని, అది చదవుకునే వేదిక కాదని తెలిపారు. ఇటీవలే అమెరికాలో ట్రంప్ అధికార యంత్రాంగం హార్వర్డ్ విద్యాసంస్థకు దాదాపుగా 2.3 బిలియన్ డాలర్ల గ్రాంటును నిలిపివేసింది. ఇకపై ఈ సంస్థ కార్యకలాపాలను కుదించాల్సి ఉందని కూడా ఉత్తర్వులు వెలువరించారు. దీనితో ఈ ప్రముఖ సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అయింది. హార్వర్డ్ ఎప్పుడూ జాతి విద్వేషకర ధోరణులకు పాల్పడుతూ వస్తోంది. సంకుచిత భావాల వారితో వర్సిటీని నింపుతున్నదని, ఫలితం కూడా ఈ విధంగానే ఉంటోందని చెప్పారు. హార్వర్డ్‌కు ఇంతవరకూ ఉన్న పన్నుల మినహాయింపు సౌకర్యాన్ని ఎత్తివేయడం జరుగుతుందని కూడా ట్రంప్ హెచ్చరించారు. కొన్ని నగరాల మేయర్ల నుంచి ఈ సంస్థకు అడ్డగోలుగా నిధులు అందుతున్నాయి. వీటి దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు. న్యూయార్క్, చికాగోల డెమొక్రాట్ మేయర్లు వామపక్ష భావజాలంతో వ్యవహరిస్తున్నారని, వీరి ధోరణి ప్రమాదకరంగా మారిందని విమర్శించారు. హార్వర్డ్ ఇటీవలి కాలంలో అగ్రశ్రేణి వర్సిటీల జాబితాలో ఎక్కడా కన్పించడం లేదని, వెనుకబడుతోందని, పైగా విద్వేషకర భావజాలానికి వేదిక అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంస్థ వ్యవహారం ఇప్పుడు ఓ జోక్‌గా మారింది. అందరికి షాకు ఇస్తోందని విమర్శించారు.

## చదువుకు వస్తే గెటౌట్ అంటావా ట్రంప్



వీసా రద్దు, దేశం నుంచి వెళ్లిపోవాలనే హెచ్చరికలపై భారతీయ విద్యార్థిని ఒక్కరు ట్రంప్‌పై కేసు వేశారు. వందలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల కోత, వారిని స్వదేశాలకు పంపించడం జరుగుతున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసకుంది. భారత్‌కు చెందిన చిన్మయ్ డియోరె అమెరికాలోని వాయ్నే విశ్వవిద్యాలయ విద్యార్థిని. తాను అమెరికాకు చదువుకోవడానికి వచ్చానని, నేరం చేయడానికి కాదని, తనను ట్రంప్ ఏ అధికారంతో తిప్పి పంపిస్తారని ఈ చిన్మయ్ ప్రశ్నించారు. తమకు అమెరికాలో చట్టపరంగా ఉండే అవకాశాలు కల్పించాలని ఇప్పటికే పలువురు విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. తమ చదువులకు గండి కొడితే తమ భవిత ఏమవుతుందని వీరు వేస్తున్న పిటిషన్లు ఇప్పుడు తీవ్రస్థాయి చర్చనీయాంశాలు అయ్యాయి. తమపై నేరపూరిత చర్యలు పైగా మరీ చిల్లర దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనల వంటి కేసులను పెట్టి తిప్పి పంపే వ్యవహారం సాగుతోందని భారతీయ విద్యార్థులు మండిపడుతున్నారు. ట్రంప్ ఏకపక్ష చర్యలను తాము చట్టపరంగా కోర్టులోనే ఎదుర్కొంటామని, తమకు న్యాయం జరుగుతుందని చిన్మయ తెలిపారు. ఒకే వర్సిటీలో విద్యార్థులు ముగ్గురు ట్రంప్‌పై కేసు పెట్టారు, వీరిలో చైనాకు చెందిన ఇద్దరు విద్యార్థులు కూడా ఉన్నారు. ట్రంప్‌తో పాటు హోంల్యాండ్ సెక్రెటరీ, ఇమిగ్రేషన్ అధికారులను కేసులో ప్రతివాదులుగా చేర్చారు. తమకు ఎటువంటి వివరణకు అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించారని, తమ స్టూడెంట్ ఇమిగ్రేషన్ స్థాయిని ట్రంప్ ఒక్క వేటుతో రద్దు చేసి పారేశారని, ఇది అన్యాయం అని ఓ ప్రభుత్వాధినేత వైఖరి వల్ల విద్యార్థులు విద్యా అవకాశాలు కోల్పోవాల్సిందేనా? అని పిటిషన్లలో ప్రశ్నించారు.

స్టూడెంట్ స్టేటస్, విద్యార్థుల వినిమయ సంబంధిత సెవిస్ వ్యవస్థను ట్రంప్ ఏ విధంగా బేఖాతరు చేస్తారని భారతీయ విద్యార్థిని తమ పిటిషన్‌లో సమగ్ర రీతిలో నిలదీశారు. విచారణ తరువాత పరిణామాలను పక్కకు పెడితే ఇప్పటికే ఈ అమ్మాయి పిటిషన్ మీడియా పరంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రకంపనలకు దారితీసింది.

## డ్రగ్స్ దందాలో ఉత్తర్‌ప్రదేశ మాజీ సిఎస్ కుమారుడు?

అమెరికాలోని ఫ్లోరిడా, కాలిఫోర్నియాలో పండించే ఓజీ కుష్ అనే డ్రగ్స్‌తో పాటు విదేశీ మ ద్యం బాటిళ్లను తెలంగాణ ఎస్‌టిఎఫ్, ఎక్సైజ్ పోలీసులు సం యుక్తంగా పట్టుకున్నారు. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి చెప్పారు. వీరిద్దరిలో ప్రితీష్ భట్ అనే వ్యక్తి ఉత్తరప్రదేశ్ మాజీ సిఎస్ తనయుడిగా భావిస్తున్నారు. స్కోడా కారు, గంజాయి, సింథటిక్ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నాంపల్లి ఎక్సైజ్ భవన్‌లో ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ సుమారు రూ.40 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. 'కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద బైక్‌పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. స్కోడా కారులో మరో వ్యక్తి ఓజీ కుష్ డ్రగ్స్‌ను మార్పిడి చేసుకునే సమయంలో ఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కారులో తనిఖీలు చేయగా 500 గ్రాముల ఓజీ కుష్ డ్రగ్, కెజి గంజాయి, 6 గ్రాముల చరస్, 4.38 గ్రాముల సింథటిక్ డ్రగ్స్‌తో పాటు 5 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాం. ఇద్దరు నిందితులు లను అరెస్టు చేశా'మని ఖురేషి వెల్లడించారు. మరో వ్యక్తి జయసూర్యగాగా గుర్తించారు. కాగా, అతడు ప్రీతిష్ భట్ స్నేహితుడిగా భావిస్తున్నారు.

## ట్రంప్ టారిఫ్‌లతో పెరగనున్న ద్రవ్యోల్బణం



చికాగో : ట్రంప్ ప్రతీకార సుంకాలతో ద్రవ్యోల్బణం పెరగనుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ హెచ్చరించారు. ట్రంప్ పరిపాలనలో విధాన మార్పులు అమెరికా కేంద్ర బ్యాంకును ఊహించని ప్రమాదంలో పడేశాయని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య యుద్ధం దేశీయ పరిశ్రమలపై కూడా పడనుందని అన్నారు. ట్రంప్ టారిఫ్‌లపై బుధవారం ఆయన చికాగోలో ప్రసంగించారు. ఇప్పటివరకు ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల పెంపుదల స్థాయి ఊహించిన దానికంటే అధికంగా ఉందని, ఈ సమస్య చుట్టూ కొనసాగుతున్న అనిశ్చితి శాశ్వత ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చని పావెల్ హెచ్చరించారు. ఉపాధిని ప్రోత్సహించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం ఫెడ్ బాధ్యత. కానీ ట్రంప్ సుంకాలు ఆ రెండింటి లక్ష్యాలను ప్రభావితం చేయనున్నాయని అన్నారు. తాజా సమాచారం ప్రకారం.. అమెరికా ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, కానీ మందగించే సూచనలు ఉన్నాయని అన్నారు. సుంకాలు కొనసాగుతూ ఉన్నప్పుడు, వాటిలో కొంతభాగాన్ని ప్రజలు చెల్లించాల్సివచ్చినపుడు ద్రవ్యోల్బణం పెరుగుతుందని సూచించారు. అధిక అనిశ్చితి నెలకొనడంతో మార్కెట్లలో అస్థిరతను గుర్తించామని అన్నారు.

## హిందూయేతరులను దేవాలయాల నిర్వహణకు అనుమతిస్తారా?



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టంలో చేసినట్లుగా, దేవాలయాలను నిర్వహించే సంస్థలలో హిందూయేతరులను చేర్చడానికి అనుమతిస్తారా.. అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు బుధవారం నిలదీసింది. హిందూ ఎండోమెంట్ల సలహా బోర్డులో హిందూయేతరులను ఎందుకు ఉంచకూడదు.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. వక్ఫ్ సవరణ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం ప్రారంభించింది. వక్ఫ్ సవరణ చట్టంలో మూడు అంశాలపై స్టేకు అవకాశం ఉందని, కాబట్టి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడం, వక్ఫ్ ఆస్తులపై వివాదాలను పరిష్కరించడంలో కలెక్టర్ల అధికారాలు, వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను కోర్టులు డీ-నోటిఫై చేయడం వంటి నిబంధనలు ఇందులో ఉన్నాయి. అయితే ధర్మాసనం ఆ మేరకు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. కానీ నేడు (గురువారం) ఈ విషయాన్ని మళ్ళీ విచారించనుంది. సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలు తీవ్రమైన పరిణామాలను కలిగి ఉన్నాయని, అందువల్ల, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడాన్ని పరిశీలిస్తామని పేర్కొంది. వక్ఫ్ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి, కాంగ్రెస్ ఎంపి మహమ్మద్ జావేద్, టిఎంసి ఎంపి మహువా మొయిత్ర, ఎస్‌పి ఎంపి జియా ఉర్ రెహమాన్, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, సిపిఐ, వైసిపి, డిఎంకె పార్టీలు, టివికె అధినేత విజరు, జమైత్ ఉలేమా హింద్, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చరాదని ధర్మాసనం ముందు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు. "చట్టం ప్రకారం" అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని కపిల్ సిబాల్ విన్నవించారు. "చట్టం ప్రకారం" అనే పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందని ఆయన కోర్టుకు తెలిపారు. వక్ఫ్-అలల్-ఔలాద్‌ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని అన్నారు. దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకోగలదు? అంటూ కపిల్ సిబాల్ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.



## సొంత పౌరులపైనే ఇజ్రాయెల్ బాంబు దాడి

గాజా : గాజా స్ట్రిప్‌లోని హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ బాంబు దాడులు చేస్తున్న విషయం విదితమే. హమాస్‌ను తుడిచిపెట్టడమే తమ లక్షమని, అప్పటి వరకు గాజాపై దాడులు ఆపబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇదివరకే ప్రకటించారు. ఈ క్రమంలో బుధవారం గాజా స్ట్రిప్‌పై దాడికి బయలుదేరిన ఒక ఫైటర్‌జెట్ పొరపాటుప ఇజ్రాయెల్ భూభాగంపైనే బాంబు జార విడిచింది. దక్షిణ గాజా సరిహద్దుకు రెండు మైళ్ల ఇవతల నిర్ యితాక్ అనే ప్రాంతంలో క్షిపణి దాడి జరిగింది. అయితే, ఈ క్షిపణి మైదాన ప్రాంతంలో పడడంతో ప్రాణ నష్టం తప్పిందని, పౌరులు ఎవరికీ ఎటువంటి గాయాలూ కాలేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) ఒక ప్రకటనలో తెలిపింది. టెక్నికల మాల్‌ఫంక్షన్ వల్లే ఈ పొరపాటు చోటు చేసుకుందని ఐడిఎఫ్ వివరణ ఇచ్చింది. ఇజ్రాయెల్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం నిర్ యితాక్ ప్రాంతంలో సుమారు 550 మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రధాని నెతన్యాహు ఉత్తర గాజాలో పర్యటిస్తున్న సమయంలోనే ఈ పొరపాటు జరగడం గమనార్హం.

## ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ పారిస్‌లో జర్నలిస్టుల ర్యాలీ



పారిస్: గాజాలో జర్నలిస్టులపై దానికి ఖండిస్తూ పారిస్‌లోని ఐఫెల్ టవర్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. జర్నలిస్టులు, పత్రికా స్వేచ్ఛా కార్యకర్తలు ర్యాలీగా ఐఫెల్ టవర్ వద్దకు చేరుకొని ఇజ్రాయిల్ దాడుల్లో 200 మంది పాలస్తీనియన్ జర్నలిస్టులకు నివాళులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాజాలోని మీడియా కార్మికులపై ఇజ్రాయెల్ దాడులను వెంటనే నిలిపివేయాలని ప్రధాన ఫ్రెంచ్ జర్నలిస్టుల సంఘాలు పిలుపునిచ్చాయి. అంతర్జాతీయ జర్నలిస్టులకు ఆ ప్రాంతంలోకి ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశాయి.

గాజాపై ఇజ్రాయిల్ యుద్ధంలో మరణించిన పాలస్తీనియన్ల స్మరిస్తూ, గాజాలో శాంతిని నెలకొల్పాలని పారిస్‌లోని ఐఫెల్ టవర్‌పై నినాదాలు చేశారు. గాజాలో కాల్పుల విరమణ, శాంతిని కోరుతూ వారు ప్లేకార్డులతో నినాదాలు చేశారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు, భార్యకు కర్ణాటక హైకోర్టు నోటీసు

ముడా స్థలం కేటాయింపు కేసు దర్యాప్తును సిబిఐకి బదలీ చేయాలనే ఆదేశాన్ని కోరుతూ ఆర్‌టిఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, ఆయన భార్యకు, ఇతరులకు కర్నాటక హైకోర్టు బుధవారం నోటీసు జారీ చేసింది. మైసూరు పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ముడా) సిద్ధరామయ్య భార్య పార్వతి బిఎంకు 14 స్థలాలు కేటాయించడంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలను ఆయన ఎదుర్కొంటున్నారు. సదరు కుంభకోణంపై లోకాయుక్త పోలీసుల దర్యాప్తును సిబిఐకి బదలీ చేయాలనే పిటిషనర్ అభ్యర్థనను తిరస్కరిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఫిబ్రవరి 7న జారీ చేసిన ఉత్తర్వును అప్పీల్ సవాల్ చేస్తున్నది. ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి అంజారియా, న్యాయమూర్తి కెవి అరవింద్‌తో కూడిన ధర్మాసనం నోటీసుకు ఈ నెల 28లోగా స్పందించాలని ఆదేశించారు.

'ప్రతివాదులు 28 లోగా స్పందించేలా నోటీసు పంపాలి. సదరు వివాదానికి సంబంధించిన అప్పీళ్లను ఆ రోజు విచారణ చేయవలసి ఉందని పేర్కొన్నారు' అని బెంచ్ తెలిపింది. అసలు పిటిషన్‌ను ఈ ఏడాది మొదట్లో తిరస్కరించారు. లోకాయుక్త దర్యాప్తు ఎటువంటి పక్షపాతాన్ని గాని, లోపాన్ని గాని ప్రదర్శించలేదని సింగిల్ జడ్జి తీర్పులో పేర్కొన్నారు.

## మే 20న గ్రామీణ హర్తాళ్

న్యూఢిల్లీ: ఈ ఏడాది మే 20న గ్రామీణ హర్తాళ్ నిర్వహిస్తున్నట్లు అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక పిలుపు ఇచ్చింది. ఆ రోజున గ్రామీణ ప్రాంతాల్లోని పని ప్రదేశాల్లో అన్ని రకాల కార్యకలాపాలను బంద్ చేయాలని పేర్కొంది. బుధవారం నాడిక్కడ అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, బికెఎంయు నేతలు జిఎస్ గోరియా, విఎస్ నిర్మల్, ఎఐఆర్‌ఎల్‌ఎ నేత ప్రసేన్‌జిత్ కుమార్ పాల్గొన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల వేదిక పిలుపు ఇచ్చిన అఖిల భారత సమ్మెకు మద్దతు ఇవ్వాలని, గ్రామీణ కార్మికులు, పేదల డిమాండ్లపై గ్రామీణ బంద్ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో తిరోగమన సంస్కరణలు, విధానాలను అమలు చేస్తుందని సమావేశంలో వక్తలు విమర్శించారు. కోవిడ్ సమయంలో మూడు నల్ల వ్యవసాయ చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించిందని, వీటిని అఖిల వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల సమాఖ్య పెద్ద ఎత్తున తిరస్కరించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఇది మొత్తం శ్రామిక ప్రజలపై బానిసత్వం లాంటి షరతులను విధిస్తుందని, ఈ కోడ్‌లతో పరిశ్రమల్లో, కార్పొరేట్ కార్యాలయాల్లోని కార్మికులకు దాదాపు అన్ని హక్కులు హరించబడతాయని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే, ఆహార సంక్షోభాన్ని తగ్గించడానికి, గ్రామీణ జీవనోపాధిని స్థిరీకరించడానికి, వేతనాలను పెంచడానికి ఎటువంటి ఖచ్చితమైన చర్యలను లేవని పేర్కొన్నారు. దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ విధాన ప్రాధాన్యతల్లో కనిపించకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ కేటాయింపులు అంతాంతమాత్రంగానే ఉన్నాయని అన్నారు. గ్రామీణ నిరుద్యోగం ఉందని, కూలి బకాయిలను చెల్లింపులను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ విధానాలన్నీ గౌరవప్రదమైన పని హక్కును నిర్వీర్యం చేస్తాయని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని అన్నారు. ఈ విధానాలు కేవలం కేంద్ర ప్రభుత్వం దగ్గరే ఆగిపోకుండా బిజెపి, బిజెపి భాగస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా విస్తరించాయన్నారు.

## తదుపరి సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ బిఆర్ గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ గవాయ్ పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సిఫారసు చేశారు. మే 13న సిజెఐ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుంది. దీంతో 51వ సిజెఐగా జస్టిస్ గవాయ్ మే 14న బాధ్యతలు చేపడతారు. ఆయన సిజెఐగా 6 నెలలు పదవిలో ఉండనున్నారు. నవంబర్‌లో ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. కాగా, సిజెఐగా బాధ్యతలు నిర్వహించే రెండో దళిత వ్యక్తి జస్టిస్ గవాయ్. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. 1985 మార్చి 16న న్యాయవాద వృత్తిలో చేరారు. 1987 నుంచి 1990 వరకూ ముంబయి హైకోర్టులో ఆయన లా ప్రాక్టీస్ చేశారు. 1992లో నాగపూర్ బెంచ్ అసిస్టెంట్ గవర్నమెంట్ లాయర్‌గా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులై 2005లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2019లో ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

## భారత్ చైనా సంబంధాలు బలపడాలి



న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని సిపిఎం ప్రధాన కార్యాలయాన్ని చైనా రాయబారి జు ఫీహాంగ్, దౌత్యవేత్తలు జౌ గువోహురు, గువో డోంగ్‌డాంగ్ బుధవారం సందర్శించారు. సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియా, చైనా మధ్య సంబంధాలు బలపడాలని సిపిఎం నేతలు, చైనా నేతలు అభిప్రాయపడ్డారు. రెండు దేశాల మధ్య సత్సంబంధాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పురాతన నాగరిత ఉన్న రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పెరగాలన్నారు. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జి జింగ్ పింగ్ మధ్య చర్చలు ఆహ్వానించదగినదని అన్నారు. రెండు దేశాల మధ్య, రెండు దేశాల ప్రభుత్వాల మధ్య, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాల బలోపేతం అవసరమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ ఉన్నారు.

# భూ భారతితో భూముల హక్కులు భద్రం








- భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- షాద్ నగర్ లో భూభారతి 2025 చట్టంపై భారీ అవగాహన సదస్సు
- షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో సదస్సు
- సదస్సుకు హాజరైన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు, నాయకులు, మీడియా ప్రతినిధులు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల మేలు కోసం భూ సమస్యల సత్వర పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో స్థానిక ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సుకు కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, సబ్ రిజిస్టర్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యంశాలను కలెక్టర్ వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటెషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు.

**భూ సమస్యల సత్వర పరిష్కారం..**

భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. భూభారతి కీలక అంశాలలో భాగంగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్ కొనుగోలు దానం తనక బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టేదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్ ఒకేరోజు జరిగిపోతుందని తెలిపారు.

అదేవిధంగా రిజిస్ట్రేషన్ మరియు మెడిటేషన్ ప్రక్రియ గురించి పలు విషయాలను వివరించారు. వలసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులు మ్యూటేషన్ చేస్తారని నిర్ణీత వ్యవధిలో తహసిల్దార్ మ్యూటేషన్ చేయకపోతే డీమ్డ్ మ్యూటేషన్ గా పరిగణించబడుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేయడం లేదా కొత్త పాస్ పుస్తకం జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సివిల్ లేదా రెవిన్యూ కోర్టు తీర్పు లోక్ అదాలత్ అవార్డు అసైన్మెంట్ పట్టా 38 సర్టిఫికెట్ 13 బి సర్టిఫికెట్ ఓఆర్సి సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే ఆర్డిఓకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. ఇక సాదా బయినామాల క్రమబద్ధీకరణ విషయంలో 2014 జూన్ రెండు కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదాభాయి నామ ద్వారా కొనుగోలు చేసి గత 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 2020 నుండి ఆ మధ్యకాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్నాచిన్న కారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డివోలు విచారణ చేసి అర్హత ఉన్నవారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని హక్కుల రికార్డులు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా రెండు అంచల అప్పులు వ్యవస్థ ఉంటుందని తెలిపారు తహసిల్దార్ జారీచేసిన పాస్ పుస్తకాలు లేదా భూదార్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పిలు చేసుకోవచ్చు రెవెన్యూ డివిజనల్ అధికారి ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్కు రెండవ అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందరికీ అందుబాటులో ఉంటాయని అందరికీ వాటి నకల్ తీసుకోవచ్చని తెలిపారు.

**సమస్యలపై పరిష్కారం కోరిన ప్రజలు, రైతులు**

షాద్ నగర్ మున్సిపాలిటీలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు నాయకులు ప్రజలు జిల్లా కలెక్టర్ ను పలు విషయాలు సమస్యలు ప్రస్తావించి పరిష్కార మార్గాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజలు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానం చెప్పారు. విల్లర్ల గ్రామ నాయకుడు నరసింహారెడ్డి, మైనార్టీ నాయకులు ఇబ్రహీం, లైబ్రరీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, క్యూసెట్ శీను, సీనియర్ జర్నలిస్టులు, సంజీవ్ కుమార్, రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, బోవ యాదయ్య తదితరులు జిల్లా కలెక్టర్ ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. ఇందులో ముఖ్యంగా ధరణి స్లాట్ బుకింగ్ సందర్భంగా చెల్లించిన రుసుము డబ్బులు తిరిగి ఇవ్వలేదని, కాస్తుల కాలం ఉంటుందా లేదా అని, ఆయా భూముల సమస్యలకు పరిష్కారం, విరాసత్, సాదా బైన, వీలునామ తదితర అంశాలకు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్కు సంధించారు. అదేవిధంగా చాలామంది తమ వ్యక్తిగత భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీవో ఎన్ ఆర్ సరిత, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఎమ్మార్వో పార్థసారథి, వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఎంపీడీవో బన్సీలాల్, ఏఈలు నిశాంత్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆయా గ్రామాల కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## పటాన్ చేరు లోని ఇక్రిశాట్ లో చిక్కిన చిరుత.



**సంగారెడ్డి :** పటాన్ చేరు లోని ఇక్రిశాట్ లో చిక్కిన చిరుత. గత రెండు రోజులుగా భయంతో ఇక్రిశాట్ కార్మికులు. బోన్ లు, సీసీ కెమెరాలు బిగించిన అటవీ శాఖ అధికారులు. రాత్రి వేకలను చిరుత కోసం ఏర్పాటు చేసిన బోన్ ల వద్ద రెండు మేకలను ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులు. వాటిని వేటాడానికి వచ్చిన చిరుత .ఎట్టకేలకు ఫలించిన అటవీ అధికారుల శ్రమ.

## ఛలో వరంగల్



ఛలో వరంగల్ ఎల్కతుర్తి లో ఏప్రిల్ 27న జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులను సమన్వయం చేసేందుకు జిన్నారం మండల పరిధి లోని బి.ఆర్.ఎస్ నాయకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.వారు పలువురు అభిప్రాయాలు,సూచనల మేరకు 19న ఉదయం 10 గంటలకు పులిగిల్ల ఫంక్షన్హా హాల్ లో జిన్నారం %దీ=ా% పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో %దీ=ా% సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు రాజేష్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ముగిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**-బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వేద పండితులను, గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ దంపతులు**

**-నాలుగు రోజులపాటు ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా కొనసాగిన బ్రహ్మోత్సవాలు**

కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ నెల 12న ప్రారంభమైన స్వామివారి ఉత్సవాలు 16 వరకు నిరంతరంగా కొనసాగాయి. మహాగణపతి పూజతో ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామి వారి ఊరేగింపు, రథోత్సవము, చక్రతీర్థంతో ముగిశాయి. ఐదు రోజులపాటు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను పొందారు. ఇందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగస్వాములైన వేద పండితులను, దేవాలయ అర్చకులను, గ్రామ పెద్దలను, యువతను బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ దంపతులు ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో మీ పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి యేటా స్వామివారి సేవలో ఇదేవిధంగా ధరించాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. స్వామివారి సేవలో పాల్గొనే ప్రతి భక్తుడికి మంచి జరుగుతుందని, సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల భక్తులు, సమీప గ్రామాల ప్రజలు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు




రిలే నిరాహార దీక్షలో యాడారం సంజీవరెడ్డి, రమణ రెడ్డి, లక్ష్మారెడ్డి, బలరాం రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, కావలి అశోక్, రిలేనిరాహారదీక్షలో కూర్చున్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 71వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి ,మద్ది బాల్రెడ్డి, సదానంద రెడ్డి, పోచుగారి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, ఉదయ్ కుమార్, బిక్షపతిరెడ్డి,మద్దిమోహన్ రెడ్డి,ముత్యాల మోహన్ రెడ్డి, సూర్యనారాయణ,ఆంజనేయులు, నర్సింలు, రాంరెడ్డి, బక్కసత్యనారాయణ,మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయటమే లక్ష్యం




**-మాజీ ముఖ్య మంత్రి భూపేష్ భాగేల్**

**-కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఆదివాసీ కృషిచేయాలి**

**-బెల్లయ్య నాయక్..**

**-శిక్షణ నిర్వహణలో ప్రశంసలు పొందిన ఆదివాసీ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు "శ్రీను నాయక్"**

చతిస్ ఘడ్ రాష్టంలోని రాయపూర్ జిల్లా ఆరంగ్ నియోజకవర్గంలో ఆదివాసీ కాంగ్రెస్ చత్తీస్ ఘడ్ రాష్ట్ర ట్రైనింగ్ క్యాంప్ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్యే జనక్ ధృ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో 5 రోజుల పాటు జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ నుండి షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ఆదివాసి కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీను నాయక్ పాల్గొన్నారు. క్యాంప్ లో జాతీయ అధ్యక్షులు ప్రస్తుత మధ్య ప్రదేశ్ ఎమ్మెల్యే విక్రాంత్ భోరియా పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ఆ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ముఖ్య మాత్రి భూపేష్ భాగేల్ మాజీ మంత్రి శివకుమార్ దాహరియా, మాజీ మంత్రి తామరద్వాజ్ సాహు తెలంగాణ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కొట్య నాయక్, రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ యువ నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ శిక్షణ ద్వారా తాను ఎంతగానో నేర్చుకున్నానని శ్రీను నాయక్ వివరించారు. తమలోని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని, నూతన ఉత్తేజంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా శ్రీను నాయక్ పేర్కొన్నారు.

## ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనేక సహాయకార్యక్రమాలు



సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రతాప్ రెడ్డి నిరంతరం ముందుండే వ్యక్తి. ఆయన పుట్టినరోజు నాడు సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గర్వంగా ఉంది". బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఛైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ గౌడ్, మోహన్ బాబు, మల్లేష్ మరియు ఇతర కార్యకర్తలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. "పుట్టినరోజు జరుపుకోవడమంటే, అది ఒక మంచి పని చేయటానికి అవకాశంగా మార్చడం" అని అక్కడ ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు వైద్య సిబంది ఈ సేవను అభినందించారు.

## హజ్రత్ జీతేపిరు దర్గాలో ప్రార్థనలు చేసిన కార్పొరేటర్ దొడ్ల...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్ కాలనీల నుండి బుధవారం రాత్రి ర్యాలీగా వెళ్లి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాండల్ షరీఫ్ ఉత్సవాలకు వెళుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్ కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ



- ఈడీ ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ..
- నేషనల్ హేరాల్డ్ కేసులో సోనియా,రాహుల్ పై ఈడి చార్జిషీట్ అన్యాయం..
- ప్రజాక్షేత్రంలో బీజేపీ సంగతి తేల్చుతాం..
- కక్ష్యపూరిత రాజకీయాలకు తెర దించుతాం...
- నీలం మధు ముదిరాజ్..
- హైదరాబాద్ ఈడి ఆఫీస్ ఎదురుగా టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా..
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న నీలం..

సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..

# ఈడీకి వ్యతిరేకంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన




**-నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జీషీట్‌లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరనమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు "ఈడి డౌన్ డౌన్", "మోడీ డౌన్ డౌన్", "అమిత్ షా డౌన్ డౌన్" నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతో ఆరోగ్యకరమైన జీవితం: డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి



తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

ఆరోగ్యకరమైన జీవితానికి పరిశుభ్రత చాలా ముఖ్యమని శుభ్రంగా ఉండటం వల్ల అనేక అనారోగ్యాలు, ముఖ్యంగా అంటువ్యాధులు రాకుండా నివారించవచ్చని డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. గురువారం పెదపూడి పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ పెద సత్యరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ మూడవ శనివారం ఈ వేస్ట్ (ఎలక్ట్రానిక్ వేస్ట్) ప్రత్యేకించి సేకరించాలని రోడ్లపై అస్తవ్యస్తంగా వేయకూడదని తెలిపారు. తడి పొడి చెత్త చెత్త సంపద కేంద్రాల వద్దకు చేర్చి ప్రజలందరూ ప్రజా ఆరోగ్యానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. గ్రామ సభలో అన్ని శాఖల అధికారులు తమ నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉషారాణి,నీటి సంఘం అధ్యక్షులు వాసు, డ్వాక్రా సంఘం సిసి చినబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి పిల్లల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



సంగారెడ్డి జిల్లా బొల్లారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 19 అంగన్వాడి సెంటర్ల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గడ్డపోతారం మున్సిపాలిటీ. లక్ష్మీపతి గూడెంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని %జణూా% జైరాం నాయక్ %×జణూా% సూపర్వైజర్ మీరా బాయి తో కలిసి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ గారు మాట్లాడుతూ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యాబోధన నేర్చుకోవడం వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆడుకోవడానికి పరికరాలు డ్రాయింగ్స్ పెయింటింగ్స్ అనేకమైన విషయాలు పిల్లలు నేర్చుకోవడం చాలా సంతోషకరమని రాబోయే రోజుల్లో ఈ పిల్లలకు ఉన్నత చదువులకు ఇలాంటి వాతావరణం చాలా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావణ్య .అశోక్. కృష్ణ రమేష్ ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆదరణ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఆదరణ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదరణ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవ సమావేశం జేఎన్టీయూ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిస్వార్ధంగా సేవలందిస్తూ ఇతర స్వచ్ఛంద సంస్థలకు దిక్సూచిలా ఉండడం హర్షణీయమన్నారు. మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు అరిగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ సమాజానికి సేవలు అదించాలన్న సదుద్దేశంతో 2003లో ఆదరణ ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు సేవలందిస్తున్నామని తమకు




సహకరించిన అధికారులకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పి.ఎస్.ఆర్.కే భగవాన్, ఐఆర్ఎస్ అధికారి రైల్వే డైరెక్టర్ సంజీవరావు డాక్టర్ చిన్నబాబు డాక్టర్ మార్త రమేష్, డాక్టర్ యోబు, సినీనటి శివపార్వతి, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత బండి రమేష్ ఆధ్వర్యంలో నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఎఐసిసి పిలుపు, టీపీసీసీ పిలుపు మేరకు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లి ఈడీ ఆఫీస్ ముట్టడికి గురువారం కాంగ్రెస్ కమిటీ సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరగగా నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్,రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం




భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏ ఎం సి వైస్ చైర్మన్ ప్రకాష్, సుంకయ్య, సంధ్య, కృష్ణవేణి, యూత్ ఐకాన్ శంకర్, జావేద్, నాయకులు అధిక సంఖ్యలో మోడీ డౌన్ డౌన్, ఈడి డౌన్ డౌన్, అమిత్ షా డౌన్ డౌన్, అను నినాదాలు చేసుకుంటూ ఈడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నవా మోడీ.

- నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నార నీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ధ్వజమెత్తారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు శ్రీమతి సోనియా గాంధీ, శ్రీ రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుం దన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీని, రాహుల్ గాంధీల పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్ధమేనని స్పష్టమవుతుం దన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నదనీ ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో




ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందనీ ఆరోపించారు. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో, ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపిందనీ అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలే దన్నారు.

## ప్రతి ఒక్కరు పశువులకు గలీకుంటూ టీకాలు వేయించాలి,

**-పశువైద్యధికారి మానస రెడ్డి**



తెలుగు వెలుగు ఏప్రిల్ 17

గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి మే 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా పశువులకు గాలి, గుంటూరు టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు, మొత్తం నాలుగు నాలుగు బ్రంధాలు గా ఏర్పడి మండలంలో ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుంది అని అన్నారు, చిన్న శంకర్ పల్లి లో పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు

## భూభారతి కొత్త చట్టం పైన మండల పరిధిలో అన్నిగ్రామాల రైతులతో సమావేశం



(ఏర్గట్ల మండలము)

ఏ ర్గట్ల మండలం నిజామాబాద్ జిల్లా లోని బట్టాపూర్ ఫంక్షన్ హాల్ లో భూభారతి కొత్త చట్టం పైన మండల పరిధిలో అన్ని గ్రామాల రైతులతో సమావేశం ఏర్పరిచి అవగాహన సదస్సు నిర్వహించటానికి వచ్చినా మన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ హన్మంత్ గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు%ో

## చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జిని ఏర్గట్ల మండల టిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము



తెలుగు వెలుగు(ఏ ర్గట్ల మండలం)... ఏ ర్గట్ల మండలం నిజామాబాద్ జిల్లానిన్ను భీంగల్ శాస్త్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జిని ఏర్గట్ల మండల టిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము ఇప్పుడు లగ్గం చేసుకుని చెక్కులు తీసుకుంటే లక్ష రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తర్వాత తీసుకుంటే లక్ష తో పాటుగా తులం బంగారం ఇస్తాం అని అబద్ధపు మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి 16 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిష్టాత్మకంగా లక్ష రూపాయల చెక్కులను పంపిణీ మాత్రమే చేయడం జరుగుతుంది అదేవిధంగా నిన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వస్తే మంత్రిగారికి స్వాగతం పలికి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సదుద్దేశంతో గౌరవ మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులందరూ కూడా పోగ్రామ్ కు వెళ్లడం జరిగింది అయితే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలతో పాటుగా తెలంగాణలో ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులందరూ గంపెడాశతో లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం వస్తుందని ఆశపడ్డారని కావున మీరు ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ఆడపిల్లలకు ఇవ్వాల్సిందేనని మంత్రి గారిని అడుగుతే ఎక్కడున్నా పోలీస్ యంత్రంగా మొత్తం టిఆర్ఎస్ పార్టీ నాయకులపై విచక్షణారహితంగా లాటి చార్జి చేయడం అమానుషం ప్రశ్నించే గొంతులమని ప్రజాపాలనని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన అందిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత నియంతృత్వ ధోరణి అనుసరిస్తూ అనుగదొక్కే విధంగా పోలీసులచే అకారణంగా లాటిజారి చేయించి బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల గాయాలకు కారణమైంది ముఖ్యంగా పోలీసులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి గారి సూచనల మేరకు టిఆర్ఎస్ కార్యకర్తల పైన లాఠీచారి చేయడం ఆటవిక చర్య ఇట్టి చర్యను ఏర్గెట్ల మండల బీహార్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజలకు మరీ ముఖ్యంగా ఆడబిడ్డలకు అందాల్సిన తులం బంగారం విషయం అడిగితేనే కోపంతో అక్కర్సో తో అమ్మాన్యంగా కొట్టించడం చరిత్రలో నిలిచిపోతుంది ఇట్టి దౌర్జన్య కాండకు కారణమైన వారి పైన కఠిన చర్య తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తా ఉన్న ము ఎన్ని నిర్బంధాలు పెట్టిన ఎంతమంది పోలీసులతో లాఠీ చార్జీలు చేయించిన కొట్టించిన ఆడపిల్లలకు రావలసిన తులం బంగారం పై మేము ప్రజల పక్షాన అడుగుతూనే ఉంటాం పోరాడుతూనే ఉంటాం అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయం యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఆర్ గ్యారంటీలు 420 హామీలు ప్రజలకు ఇచ్చేవరకు ప్రశ్నిస్తే ఉంటాం ఈ కార్యక్రమంలో ఏరియట్ల మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నాడు ఆలయ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టినరోజు జరుపుకోవడమంటే, అది ఒక మంచి పని చేయటానికి అవకాశంగా మార్చడం, ఆయన సేవా దృక్పథానికి ఇది చిన్న నిదర్శనం మాత్రమే, "సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రతాప్ రెడ్డి నిరంతరం ముందుండే వ్యక్తి. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గర్వంగా ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సేవను అభినందించారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని బయమ్మపల్లి, శానగొండ, రూప్ నారాయణపేట, జీలగుంట గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దెబ్బతిన్న పంటలకు సంబంధించి అంచనాలను రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగింది అని తెలిపారు. నివేదిక అందిన వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు ఎలాంటి సహాయం అందించలేదని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఓదెల మండలంలోని పోత్కపల్లి, మడక, కన గర్తి, పిట్టల ఎల్లయ్య పల్లి, గుండ్లపల్లి గ్రామాల్లోని పిఏసిఎస్, ఐకెపి ల ద్వారా ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు సెంటర్లను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుత పంట కాలానికి కూడా ఎలాంటి కటింగులు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని కఠినమైన ఆదేశాలను అధికారులకు అందించడం జరిగిందని చెప్పారు. సెంటర్లలో ఎలాంటి అవినీతి జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సన్న వడ్లకు ప్రస్తుతం కూడా బోనస్ 500 చొప్పున అందించడం జరుగుతుందన్నారు. . రానున్న రోజుల్లోనూ రైతుల సంక్షేమమే తన పరమావధిగా భావించి కృషి చేస్తానని చెప్పారు. మానేరు, హుస్సేన్ మియా వాగుల నుండి లారీల ద్వారా ఇసుక రవాణాను నిలుపుదల చేయించి రైతుల కోసం పంట పొలాల కోసం నీటి నిల్వలను పెంపొందించడానికి ఎంతో శ్రమపడి కృషి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్క క్షణం కూడా రైతుల సంక్షేమం కోసవే తాను పాటుపడుతున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్,ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజనీకాంత్, మాజీ సర్పంచులు ఆకుల మహేందర్, అంకం రమేష్, పడాల రాజు, రెడ్డి రజినీకాంత్, నీర్ల శ్రీనివాస్, అంబాల కొమురయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు.... రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్


**-ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ చెల్లిస్తే 25 శాతం రాయితీ అమలు**
**-ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి**
**-ఎల్.ఆర్.ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్**




కరీంనగర్: జిల్లాల్లో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. ఎల్ ఆర్ ఎస్ చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వాహనదారులకు షాక్

**-హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు అంటూ కొత్త రూల్స్...**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Transport Department– Procedure for Implementation of High Security Registration Plates (HSRP) in respect of Old / in-use vehicles registered prior to 01.04.2019 in the State of Telangana –Notification –Orders-Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT

G.O.Ms.No. Dated:09.04.2025.
Read the following:-

1. G.O.Ms.No.23, T.R&B(Tr.I) Dept., dt.30.09.2019.
2. G.O.Ms.No.24, T.R&B(Tr.I) Dept., dt.30.09.2019.
3. Minutes of the Meeting held on 19.11.2024 in compliance to Hon'ble Supreme Court Orders 04.11.2024 vide W.P.No.13029/1985 for implementation of HSRP.
4. From the Transport Commissioner, Telangana State, Hyderabad, Letter No.325/R/2024, dated: 10-12-2024 & 07.02.2025.

ORDER:

In the G.O. 1st read above, the Govt. of Telangana have issued orders specifying the standard of Motor Vehicles (High Security Registration Plates) and the procedure for implementation of the Motor Vehicles (High Security Registration Plates) order.2018 in respect of only New Vehicles in the State of Telangana w.e.f 01.04.2019.

2. In the G.O. 2nd read above, the Govt. of Telangana have issued amendment orders substituting the Rule 79 for sub-rules (4), (5) and (6) of Telangana Motor Vehicles Rules.1989.

3. In the reference 3rd read above, the Ministry of Road, Transport and Highways, Govt. of India have conducted a meeting for compliance of Hon'ble Supreme Court's order dt.04.11.2024 vide W.P.No.13029/1985 (M.C. Mehata Vs UOI & Ors) regarding implementation of High Security Registration Plates (HSRP) vide G.S.R.No.1162 (E), dated 04-12-2018 and Order S.O. 6052(E) dated: 06-12-2018 and measures to be taken by the states "for affixation of HSRP on vehicles manufactured prior to 01-04-2019".

4. In the letter 4th read above, the Transport Commissioner, TG.Hyd., while submitting necessary proposals has requested the Govt., to issue necessary orders for implementation of the High Security Registration Plates (HSRP) on vehicles manufactured prior to 01-04-2019.

5. Government after careful examination of the proposal of the Transport Commissioner, Telangana State and keeping in view of the compliance of Hon'ble Supreme Court's order dt.04.11.2024 vide W.P.No.13029/1985 (M.C. Mehata Vs UOI & Ors), hereby decide to implementation of the High Security Registration Plates (HSRP) on vehicles manufactured prior to 01-04-2019 in the State of Telangana.

2019కి ముందు బండి అయితే హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు పెట్టుకోవాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ... బైకులకు రూ.320 నుండి రూ.500 వరకు... ఆటోలకు రూ.350 నుండి రూ.450 వరకు... కార్లకు రూ.590 నుండి రూ.860 వరకు... కమర్షియల్ వాహనాలకు రూ.600 నుండి రూ.800 వరకు నంబర్ ప్లేట్ రేట్లు... వాహనానికి సెప్టెంబరు 30లోగా నంబర్ ప్లేట్స్ బిగించుకోవాల్సిందే... లేదంటే వాహనాన్ని అమ్మడానికి, కొనడానికి.. వాహనంపై ఇన్సూరెన్స్, పొల్యూషన్ వర్తించవు... హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం రోడ్లపై తిరిగితే పట్టుకోవాలని పోలీసులకు రవాణా శాఖ ఆదేశాలు జారీ... ఈ నంబర్ ప్లేట్స్ కోసం వాహనం ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా ఉండాలి...

## ఈ నెలాఖరులోగా 20,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు?




%ాజ% వర్గీకరణ అమల్లోకి రావడంతో ఉద్యోగాల భర్తీపై %+ూఌ% ఫోకస్ చేసింది. %ు+ూాజ%, పోలీస్, గురుకుల, వైద్య నియామక సంస్థల ద్వారా ఈ నెలాఖరుకు 20వేల పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని యోచిస్తోంది. విభాగాల వారీగా వారంలో ఖాళీలను క్యాబినెట్ సబ్ కమిటీ గుర్తించనున్నట్లు సమాచారం. %=ుజ%, వైద్యారోగ్య శాఖల్లో 10%ఖ%, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ విభాగాల్లో 2-3%ఖ%, గురుకులాల్లో 2%ఖ% బ్యాక్ లాగ్ పోస్టులున్నట్లు తెలుస్తోంది..

## రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుండి అనుమతులు ఇవ్వండి

**-అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్.**
**-బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ పై మంత్రితో చర్చ.**



కుబీర్ మండలంలో చేపడుతున్న బీటి రోడ్ల పనులకు అటవీ శాఖ నుండి అనుమతిలివ్వాలని, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారు. గురువారం ఆయన హైదరాబాదులో మంత్రిని కలిశారు. కుభీర్ నుండి దోడర్న, కుభీర్ నుండి తోటంబా, కుంటాల మండలంలో దౌనెల్లి నుండి మహారాష్ట్ర బార్డర్ వరకు చేపడుతున్న రోడ్ల నిర్మాణాల్లో కొంత ఫారెస్ట్ భూమి ఉందని, వాటికి అటవీశాఖ అనుమతి కావాలని, అధికారులు అడ్డుపడుతున్నారన్నారు. ప్రజా సౌలభ్యం కోసమే రోడ్ల నిర్మాణం జరుగుతుందని, తక్షణం అనుమతికై అటవీశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ పై మంత్రితో కాసేపు చర్చించారు. అదేవిధంగా పలు సమస్యలను మంత్రికి విన్నవించారు.

## జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ బస్తి దవాఖాన

**-ప్రారంభించిన ఎం ఎల్ ఎ డా. సంజయ్ కుమార్**



జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి,వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్ల ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ??జగిత్యాల పట్టణ 8వ వార్డు భవానినగర్ లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా... మెడికల్ హబ్ గా జగిత్యాల రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి. జగిత్యాల మెడికల్ కాలేజీ,నర్సింగ్ కళాశాల,క్రిటికల్ కేర్ యూనిట్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి. జగిత్యాల జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణ అభివృద్ధికి పరిసర గ్రామాలను శివారు ప్రాంతాలను కలపడం వల్ల అభివృద్ధి.. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జాప్యానికి కారణం గత ప్రభుత్వ హయంలో నిధుల మంజూరు ఆలస్యమే ప్రధాన కారణం... మెడికల్ కాలేజి మంజూరు చేసా అన్నారు.

# వ్యక్తి అరెస్ట్.. గంజాయి స్వాధీనం.



కరీంనగర్: గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామ శివారులోని రైస్ మిల్లో పనిచేస్తున్న ముకేష్ అనే బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముకేష్ గంజాయి కలిగి ఉన్నాడన్న సమాచారం మేరకు గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ నిందితుని అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జపాన్ లో పెట్టుబడుల విషయం తొలి అడుగు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి జపాన్‌లో తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడుల వేట మారుబెనీతో వెయ్యి కోట్ల ఒప్పందం పెట్టుబడులు సేకరించడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి వ్యాపార దిగ్గజం మారుబెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం సీఎం బృందం జపాన్ లోని సోనీ హెడ్ క్వార్టర్స్ ను సందర్శించింది. జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకుముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది.. టోక్యోలో మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై ఇరువురు చర్చించారు. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ప్రాజెక్టు చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. సదరు ఇండస్ట్రియల్ పార్క్‌లో జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. తద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అవకాశం ఉంది. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలుఅందుబాటులోకి వస్తాయని, తద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని చెప్పారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతను మారుబేని నెక్ట్స్. జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా ప్రశంసించారు. తెలంగాణలో అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామని చెప్పారు. కాగా, మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉందీ కంపెనీ..

## బిజెపి జాతీయ అధ్యక్షుల నియమానికి ముహూర్తం ఖరారు



హైదరాబాద్ పట్టణ కెంద్రంలో తెలంగాణ రాజకీయాల్లో రోజుకో కీలక పరిణామంచోటుచేసుకుంటోంది. ఇటీవల రాష్ట్రంలో నడుస్తోన్న రాజకీయాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జోరుగా నడుస్తుండగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేస్తున్నామంటూ కాంగ్రెస్ పార్టీ చెప్తుంటే, తప్పుల తడకతో జనాలను మోసం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తూ ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే.. బీజేపీ పార్టీ కూడా తమ గళాన్ని గట్టిగా వినిపిస్తూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇటీవల.. ప్రధాని మోదీ కులానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమదైన శైలిలో ఖండిస్తూ.. కమల దళం అందరి దృష్టిని తమవైపు తిప్పుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడి నియమానికి ముహూర్తం ఖరారు అయింది, ఈనెల 20 తర్వాత బిజెపి జాతీయ అధ్యక్షుడుని ప్రకటించనున్నారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో ఆరు రాష్ట్రాల అధ్యక్షుల ను ప్రకటించే ఛాన్స్ ఉంది. దీనికోసం బుధవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అమిత్ షా, రాజ్ నాథ్, నడ్డా, పాల్గొన్నారు. తెలంగాణ ఏపీ, తో సహా యూపీ, మధ్యప్రదేశ్ ఉత్తరఖండ్, కర్ణాటక, పుదుచ్చేరి, అధ్యక్షులను త్వరలోనే ప్రకటించనున్నారు.

# ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి

**- కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు**

పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది.

పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండి' అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, 'ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి– కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి' అని ఉద్బోధించారు.

గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం. శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయుడును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు.



ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభకనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమంద్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు.

డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. ఆధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్టు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సల్స్ అరెస్ట్



ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 22 మంది నక్సల్స్ అరెస్ట్ అయ్యారని గురువారం పోలీసులు వెల్లడించారు. టేకుమట్ల గ్రామం సమీపాన అడవుల్లోంచి తక్కువ క్యాడర్ నక్సల్స్ ఏడుగురు పట్టుబడ్డారని, మరో ఆరుగురు బెల్చార్ గ్రామ అడవుల్లో దొరికారని , ఇంకో తొమ్మిది మంది కందకర్క గ్రామం అడవిలో పట్టుబడ్డారని పోలీసులు వివరించారు. వీరి దగ్గర నుంచి టిఫిన్‌బాంబులు, జిలాటిన్ స్టిక్స్, డిటొనేటర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, బ్యాటరీలు, మావోయిస్టు కరపత్రాలు , ఇతర వస్తువులు స్వాధీనం అయ్యాయని చెప్పారు. అరెస్టయిన వీరంతా 19 45 ఏళ్ల లోపు వారే

## 21న రాహుల్ అమెరికా పర్యటన



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఈనెల 21 నుంచి 22 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్ లోని బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్శిటీ లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్‌వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతోపాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోనూ సమావేశమవుతారని వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు అమెరికాలో పర్యటించారు.

## కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి అండగా నిలిచిన సిఎం రేవంత్ రెడ్డి




కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి సిఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. మూడు నెలలుగా కోమాలో ఉన్న బాలికకు మెరుగైన చికిత్స కోసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. జపాన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి వార్త పత్రికలు చదువుతూ బాలిక స్థితికి చలించిపోయారు. బాలిక ఆరోగ్య స్థితిని తెలుసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నందికొండకు చెందిన హారిక కొద్ది రోజుల క్రితం ఇంటిముందు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన హారిక కోమాలోకి వెళ్లింది. అప్పటినుంచి కుటుంబ సభ్యులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా నయం కాలేదు. బాలిక తండ్రి రెండేళ్ల క్రితం చనిపోవడం, కుటుంబం పేదరికంలో ఉండటంతో మెరుగైన చికిత్స అందించలేకపోయారు. వైద్యం కోసం ఆదుకోవాలని హారిక తల్లి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వార్తాపత్రికల్లో చిన్నారిపై వచ్చిన కథనాలను చూసిన సిఎం రేవంత్ రెడ్డి చలించిపోయారు. హారికకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డికి చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్వకేట్ పై దాడి దుర్మార్గపు చర్య.



గురువారంరోజు స్థానిక మంచిర్యాల పట్టణంలోని జిల్లా కోర్టు భవనం ముందు అడ్వకేట్లు నిరసన తెలుపడం జరిగింది ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భుజంగరావు మాట్లాడుతూ .అడ్వకేట్స్ పై దాడి చేయడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య ఏదైతే నిన్న సూర్యపేటలో అడ్వకేటుపై దాడి చేసినటువంటి వారిని వెంటనే చర్యలుతీసుకోవాలి.అంతేక కాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు అడ్వకేట్లకురక్షణకల్పించేటటువంటి చట్టాలను త్వరలో అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో దత్తు ,తుల ఆంజనేయులు , గోపతి రవి,శ్రీరాములు ,జాడి తిరుపతి ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ,పశువైద్య మరియు పశువర్ధక శాఖ బాల్కొండ ,



మండలంలోని బాల్కొండ గ్రామంలోని నడిమి గల్లీ మరియు ఆర్మూర్ గల్లీ నందు 262 పశువులకు (ఆవులు మరియు గేదెలకు) ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేయటం జరిగింది. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుండ్లతో చొంగ కారటం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవటం, పాల ఉత్పత్తి తగ్గిపోవటం, చూడి పశువుల్లో అబార్షన్లు అవ్వటం వంటి లక్షణాలు ఏర్పడతాయి. కనుక పాడి రైతులు ముందు జాగ్రత్త చర్యలలో బాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా తమ పశువులకు తీసుకో గలరని ఈ కార్యక్రమం శుక్రవారం (18-4-25) బాల్కొండ గ్రామంలోని పోచమ్మ గల్లీలో పశువులకు నిర్వహించ బడునని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనుషులు టి. మహేష్, వి. నర్సయ్య, బి. గంగాధర్, పోతలింగం, పశువైద్య సిబ్బంది %బాూ% ప్రవీణ్, గోపాలమిత్ర ప్రణీత్, షకీల్, మల్లేష్ పాల్గొన్నారు. డా. గౌతమ్ రాజు, పశు వైద్యధికారి , బాల్కొండ.

## భీమారం మండలంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం.




భీమారం మండలం అంకుషాపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండల అంగన్వాడి టీచర్లు గర్భిణీలకు శ్రీమంతాలు మరియు పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు చేయించారు. ఈ సందర్భంగా అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీ ఓ సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ ఉమెన్ హబ్ లిప్సిక, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి రావాలి. కాంగ్రెస్ నాయకులు



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి రావాలని పూజలు నిర్వహించినా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మంచిర్యాలలో బీసీ సంఘాల నిరసన ప్రదర్శన.



బీసీ వర్గాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 17 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో ఆమరణ దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గారి దీక్ష విరమణకు కేంద్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని వివిధ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బత్తుల సిద్దేశ్వర్ దీక్షకు సంఘీభావంగా గురువారం రోజున మంచిర్యాల బీసీ భవన్లో వారు ప్రదర్శన నిర్వహించారు. దేశవ్యాప్త జన గణనలో కులగణన చేపట్టాలని, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుని రాజ్యాంగపు 9వ షెడ్యూల్లో చేర్చాలన్న డిమాండ్లకు మద్ధతుగా బత్తుల సిద్దేశ్వర్ గారు దేశ రాజధాని లో ఆమరణ దీక్ష చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ దేశంలో మెజార్టీ వర్గమైన బీసీల న్యాయమైన డిమాండ్ల విషయంలో దాగుడుమూతలు ఎందుకని వారు ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడతామని హామీనిచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నేడు బీసీలను మోసగిస్తున్నదని వారు తెలిపారు. బీసీల లిస్టులో ముస్లిములు ఉన్నారనే సాకుతో తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తున్న బిజెపి నాయకులు.. తాము అధికారంలో ఉన్న గుజరాత్, కర్ణాటకల్లో ముస్లింలకు బీసీ హోదా కల్పించింది నిజం కాదా అంటూ వారు ప్రశ్నించారు. అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి బీసీల న్యాయమైన డిమాండ్ల విషయంలో సాకులు వెతకడం మానుకోవాలని వారు కోరారు. బీసీనని చెప్పుకుని ఓట్లడుగుతున్న నరేంద్ర మోడీ బీసీల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలని వారు కోరారు. న్యాయమైన హక్కుల కోసం బీసీ బిడ్డలు మరింత సమరశీలంగా ఉద్యమించాలని బీసీ ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల అంజయ్య, రిటైర్డు ఎంఇవో శ్రీరామోజు కొండయ్య, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామదాసు, వేముల అశోక్, కొండ శంకరయ్య, మోర చరణ్, కర్నాల మధు, కొండపాక ప్రభాకర్, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ మండలంలో డిపిఓ ఆకస్మిక పర్యటన.

జైపూర్ మండలంలో జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర రావు ఆకస్మికంగా పర్యటించారు. మండలంలోని మిట్టపల్లి, కాన్కూర్, ముదిగుంట, గంగిపల్లి, శెట్ పల్లి గ్రామ పంచాయతీలను సందర్శించాడు. ఈ సందర్భంగా గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, లేదంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శులకు హెచ్చరించడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు. నర్సరీలను పరిశీలించి మొక్కలు 100% పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతీ రోజు ఉదయం సాయంత్రం నీరు అందించాలని, శ్మశాన వాటిక లను అందరు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు సరఫరా లో అంతరాయం లేకుండా



చూసుకోవాలని, చలి వేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ పర్యటనలో డీపీవో వెంట మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు పంచాయితీ కార్యదర్శులు బి.సాయికిరణ్, బి.సురేందర్, పి.సురేష్, ఏ.సత్యనారాయణ, ఆర్.ప్రతిభ రాణి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు




వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం జంపయ్య వ్యవసాయ భూమి కొన్నాడు . ఈ క్రమంలో డబ్బు అవసరం ఉండి బానోత్ కొమ్మాలు కు చెప్పి ఎక్కడైనా అప్పు ఇప్పించమని చెప్పగా, అతను సరే అని ఒప్పుకొని అతనికి పరిచయం ఉన్న వ్యక్తి దగ్గర నుంచి, మధ్యవర్తిగా ఉండి అతనికి 50,000/- రూపాయలు అప్పుగా ఇప్పించినాడు. మరల జంపయ్య ఇంటి నిర్మాణం కోసం డబ్బులు అవసరం ఉండి బానోత్ కొమ్మాలు ను అడగగా మరల మధ్యవర్తిగా ఉంటూ డబ్బులు ఇప్పించినాడు. జంపయ్య అవసరం ను ఆసరాగా తీసుకొని కొమ్మలు జంపయ్య భార్య ను శారీరకంగా లొంగ తీసుకున్నాడు. విషయం తెలుసుకొని జంపయ్య పెద్ద మనుసుల సమక్షంలో పిలిపించగా గ్రామ పెద్దమనుషుల గ్రహించి బానోత్ కొమ్మాలు ది తప్పు అని చెప్పి, కొమ్మాలు ఇప్పించిన డబ్బులలో 70000/- రూపాయలు జరిమానా విధించినారు. ఈ క్రమంలోనే బానోత్ జంపయ్య తన పరువు పోయింది అని అనుకొని ఏ విధంగానైనా కొమ్మాలును చంపాలని భార్య విజయ , ఇద్దరు కలిసి కొమ్మలు ను ను చంపాలని నిర్ణయించుకున్నారు. కొమ్మలు ను చంపుటకు రెండు ఇనుప కత్తులు తయారు చేసుకోని పథకం ప్రకారం తేది: 12.04.2025 రోజున నిదితురాలు మృతునికి ఫోన్ చేసి పథకం ప్రకార నిందితులు కత్తులను తీసుకొని మొక్కజొన్న చేనులో కి వెళ్ళి వెనుక వైపు నుండి వచ్చి వీపు భాగంలో కుడివైపు కత్తితో పొడిచినారు.కొమ్మాలు హత్య కేసులలో అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేసిన తర్వాత పోలీస్ లు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపనైనది. నిందితులు హత్యకు వాడిన రెండు ఇనుప కత్తులను అతనితో మాట్లాడడానికి ఉపయోగించిన సెల్ ఫోన్ ను, వారు ఉపయోగించిన బండిని స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించారు.

## నర్సాపూర్ తాలూకా కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ శిక్షణ శిబిరం

**-ఆడిటర్లు నిష్పక్షపాతంగా బాధ్యత వహిస్తూ అన్ని సంఘాలని ఆదర్శంగా తీర్చిదిద్దాలి అన్న**

**- శ్రీనివాసరావు పి.డి మెదక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల సమాఖ్యలో నిర్వహిస్తున్నటువంటి ఐదు మండలాల నుండి వచ్చిన చిన్న సంఘాల తనిఖీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ ప్రాజెక్టులో కొత్తగా చేపట్టిన చిన్న సంఘ కూడా ఆడిట్ వల్ల సంఘంలో లోటుపాట్లు గాని, సంఘం యొక్క ఆర్థిక పరిస్థితి ని గానీ పారదర్శకంగా అందరూ సభ్యులకి తెలియడం కోసం ఈ ఆడిట్ అనేది నిర్వహించబడుతుందని తెలియజేయడం జరిగింది. తద్వారా సంఘాలు బలోపేతం అవుతూ మరింత ఎక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే విధంగా రుణ పరపతి సంస్థలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని తెలియజేయడం జరిగింది. ఆడిటర్లు నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా బాధ్యత వహిస్తూ అన్ని సంఘాలను ఆడిట్ చేస్తూ సంఘాలను




ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని వారికి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు తో పాటు ఐకెపి ఏ.పీ.ఎం. గౌరీ శంకర్, ట్రైనర్ దత్తాత్రేయ,సీసీలు దేవి సింగ్ రవీందర్ భాగ్య అకౌంటెంట్ మల్లేశం ఆపరేటర్ సురేష్,సి ఆర్.పి.సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం.




భీమారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఎస్సై కె. శ్వేత బస్టాండ్ ఆవరణలో ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదని, వాహనాల సంబధిత ధ్రువ పత్రాలు ఉంచుకోవాలని, పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అతివేగం గా మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపరాదని, వేగం కన్నా ప్రాణం మిన్న అని తెలిపారు. ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఈవీఎస్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ లో ప్రతిభ చూపిన చిన్నారి.




మంచిర్యాల జిల్లా, హాజీపూర్ లోని గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరిగిన ఈవీఎస్ ప్రాజెక్ట్ కాంపిటీషన్స్ లో నేరెళ్ల హిమాన్షిని గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు తిరుపతి పతకాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన నేరెళ్ల హిమాన్షిని నికి తరగతి టీచర్ సంధ్యా, పాఠశాల సిబ్బంది మరియు కుటుంబసభ్యులు అభినందలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నిర్మల్ / లోకేశ్వరం / ఏప్రిల్ 17 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి.** లోకేశ్వరం మండలంలోని పంచాగుడి గ్రామానికి చెందిన కే లింగవ్వ కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం రోజు అందజేశారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో ఈ చెక్కు ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ వారి బృందం పాల్గొన్నారు.

## వెండితెరపై ఓదెల మల్లన్న

**-అభిమానుల కేరింతలతో ఓదెల టు సినిమా విడుదల**



ఓదెల 2 విడుదల అయిన సందర్భంగా ఉదయం మల్లికార్జున స్వామి దేవస్థానం లో సినిమా విజయవంతం కావాలని పూజలు చేసి, అనంతరం దర్శకుడు సంపత్ అమ్మానాన్న కుటుంబ సభ్యుల తో కలసి సినిమా చూసిన సంపత్ మిత్ర బృందం, పెద్దపల్లి శ్రీనివాస థియేటర్ ఆవరణంలో సినిమానంతరం కేక్ కట్ చేసి బాణసంచా పెంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్, గడిగో ప్పల సంతోష్, దాసరి కోటి,కనకిరెడ్డి సతీష్, బోయ సంతోష్, బీరం రవి, మహమ్మద్ అజ్జు, తదితరులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**
**వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ %ు% మ్యూటేషన్ కు భూమి పటం**
**30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
**భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక**
**భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్: భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉ ంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ వారోత్సవాలలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ ,



బాల్కొండ మండలంలోని ఫైర్ వారోత్సవాలు సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలోనీ %ఖజ=% కాలనీలో కరపత్రాల పంపిణీ మరియు పోస్టర్స్ అతికించడం జరిగింది , %ూా+% గ్యాస్ అగ్నిప్రమాదల నివారణ మరియు సిలిండర్ అగ్నిప్రమాదులపై డెమో కూడా నిర్వహించడం జరిగింది. వంటింట్లో ఎల్పిజి సిలిండర్ తో పాటించవలసిన చిట్కాలను, మెళకువలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగింది. మరియు చుట్టూ ప్రక్కల జరిగే ఇతర అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలతో కూడిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి శేఖర్ మరియు సిబ్బంది ఫైర్ స్టేషన్ బాల్కొండ వారు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది ,

## 15 లక్షల అంచనా ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామంలో 15 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల స్థానిక ఎమ్మెల్యే రాయి వెంకటేశ్వర్లు ప్రారంభించారు లి అనంతరం వారు పాఠశాల గదులను పరిశీలించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించడం చాలా సంతోషకరమని ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యం కొరకు వందల కోట్లు నిధులు సమకూర్చిందని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది విద్య మాత్రమే అని తెలియజేశారు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలకి దేశానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటి గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంఈఓ నాగజ్యోతి, ఐటిడిఏ డి ఈ మధుకర్ , ప్రసాద్ రావు ,వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు


# ప్రోటోకాల్ ను అనుసరించరా.?

**-దళిత కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామి ని కించపరుస్తారా.?**
**-శిలాఫలకం తొలగించడం పద్ధతి కాదు.**
**-ఎస్సీ, ఎస్టీ జాతీయ, కార్మిక, ఫెడరేషన్ నాయకుడు నూతుల నరేందర్ డిమాండ్.**



నాటి 1995 సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా పటాన్చెరు మండలం బీడీఎల్ పరిశ్రమ ముందు ఎన్నో ఆటంకాలు ఎదురైనా, ఎంతోమంది బెదిరింపులకు పాల్పడ్డా, వేరవకుండా పోరాడి ఏర్పాటు చేసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తొలగించి ఆ విగ్రహం స్థానంలో అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నా అప్పటి శిలాఫలకం తొలగించి నూతన శిలాఫలకం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ జాతీయ కార్మిక ఫెడరేషన్ నాయకుడు నూతల నరేందర్ నిరసన వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం బిడిఎల్, భానూర్ లో ఆయన మాట్లాడుతూ 1995 సంవత్సరంలో బీడీఎల్ పరిశ్రమ ముందు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయ తలసి సుమారు 170 మంది బీడీఎల్ అధికారులు, కార్మికులు ఏకమై అధికారులు రూ 500 చొప్పున, కార్మికులు రూ 250 చొప్పున వారి వేతనాల్లో నుంచి సమకూర్చుకొని ఎన్నో ఆటుపోట్లకు ఎదురు నిలిచి, బెదిరింపులకు తట్టుకొని అప్పటి కేంద్ర మంత్రి జీ, వెంకటస్వామి చేతుల మీదుగా గద్దర్ సూచనల ప్రకారం నడుచుకుంటూ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఆ విగ్రహాన్ని బీడిఎల్ పరిశ్రమ లో విధులు నిర్వహించిన ఓ అధికారి కళాకారుడు తన స్వాహస్థాలతో తీర్చిదిద్దాడని ఆయన తెలిపారు,జి.వెంకటస్వామి రూల్ అఫ్ రిజెర్వేషన్ అమలు పరచి ఎస్సి,ఎస్టీ,బిసి లకు ఉపాధి అవకాశాలు కలిగించారాని,పబ్లిక్ సెక్టార్ ఛైర్మెన్గా బి.డి.ఎల్ పరిశ్రమకు వర్క్ ఆర్డర్లు ఇప్పించారని అలాంటి వ్యక్తి పేరు తొలిగించడం శోచనియమని అన్నారు. అయితే ఇప్పుడు కొందరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న కారణం చూపి అందుకు రాజకీయ రంగు పులిమారని ఆయన ఆరోపించారు. ఈ విగ్రహం ఏర్పాటు లో భానూర్ సర్పంచ్ సుమారు ఐదు లక్షలు నగదు ఇచ్చినట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలబడి ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఒకవేళ ఏదో కారణం చూయించి అప్పటి శిలాఫలకం తొలగిస్తే మాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఉ న్న విగ్రహాన్ని తొలగించి నూతన విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న వారికి ప్రోటోకాల్ నిబంధనలు తెలియవా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు విగ్రహం ఏర్పాటు చేసే సమయంలో అగ్రవర్ణాల వారి తీవ్ర వ్యతిరేకతల మధ్య అన్ని సమస్యలను పరిష్కరించి విగ్రహం ఏర్పాటు చేసిన వారి పేర్లు తెరమరుగు చేయాలనుకోవడం సహించరాని విషయమని ఆయన ఆరోపించారు. దీనిపై త్వరలో బీడీఎల్ పరిశ్రమ యాజమాన్యం పై ఇప్పుడు నూతన విగ్రహం ఏర్పాటు పేర రాజకీయాలు చేస్తున్న వారిపై లోక్ సబాస్పీకర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇకనైనా అందరినీ కలుపుకొని ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ పాత శిలాఫలకం తొలగించకుండా నూతన విగ్రహం ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. అలా కాకుండా పాత శిలాఫలకం తొలగిస్తే మాత్రం ఫిర్యాదులు, నిరసనలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత దళిత రత్న అవార్డు పురస్కారం అందుకున్న బొమ్మల మైసయ్య




హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో మహనీయుల జయంతి ఉత్సవ కార్యక్రమంలోమెదక్ జిల్లా,నార్సింగి మండల్, నార్సింగి గ్రామానికి చెందిన, బొమ్మల మల్లవ్వ.తల్లి, తండ్రి బొమ్మల పెద్ద ఆశయ, కుమారుడు..బొమ్మల మైసయ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ దళిత బహుజన హక్కుల కోసం పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధిస్తు నిరంతర సామాజిక కార్యక్రమాలతో దళిత జాతి ఐక్యం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే గౌతమ బుద్ధుడు లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక ఉ ద్యమాలకు పురుడు పోస్తున్న బొమ్మల మైసయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రవీంద్రభారతిలో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ ద్వారా దళిత రత్న అవార్డు పురస్కారాన్ని అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా సేవలను గుర్తించి నాకు దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసి ప్రతిష్టాత్మకంగా దళిత రత్న అవార్డును నాకు ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత ఉ ద్యమాలకు పురుడు పోస్తానని రాష్ట్రంలో దళిత బహుజన బిడ్డలను ఐక్యం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూర్తిగా ఉ న్నత శిఖరాలకు ఎదగడం కోసం భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం కోసం పోరాటాన్ని సంసిద్ధం చేస్తామన్నారు, నాకు విన్నట్టు ఉంటూ సామాజిక ఉద్యమంలో సంపూర్ణ సహకారాన్ని అందించిన నా సతీమణి. బొమ్మల శోభ నా కుమార్తెలు: బొమ్మల బ్యుల, బొమ్మలపెరిసి, లైనా కుటుంబ సభ్యులకు ఈ అవార్డు పురస్కారాన్ని అంకితంచేస్తు, ఈ అవార్డు పురస్కారం అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులకు పేరుపేరునా అభివందనాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## వ్యభిచార ముఠా ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట లోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటులను వరంగల్ టాస్కోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా నర్సంపేట లో, వరంగల్ జిల్లా కు చెందిన ఒక మహిళ తన ఇంట్లో ఇతర ప్రాంతాల నుండి మహిళలను రప్పిచ్చి కొంతకాలంగా అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో విక్రమ్,కొయ్యల రమేష్, , భానోజీపేట కొయ్యల నితిన్ భానోజిపేట వీరు ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన . గిన్నారపు ఉమ ను విచారణ నిమిత్తం నర్సంపేట పోలీసులకు అప్పగించడమైనది. సీజ్ చేసినవి సెల్ ఫోన్స్.-5,%ఝుంష్ట్ర%-2750,కండోమ్ పాకెట్స్ -1000 4. డిస్కొవర్ బైక్ 5. %ఎ×ఎ% పరీక్ష నిర్ధారణ కిట్స్-29 పట్టుకొన్నారు. మధుసూదన్, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై %ూణ% చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు %ఖ%. శ్రీధర్, ఇన్స్పెక్టర్ టాస్కోర్స్, టీం మెంబెర్స్ %ఔూా×% రాజేశ్వరి హెడ్ కాన్స్టేబుల్ %ూ%. కృష్ణ, కాన్స్టేబుల్స్ %దీ%.రాజు, %ఖ%. నరేష్ మరియు %వీ%. గణేష్ లను టాస్కోర్స్ ఏసిపి మధుసూదన్ గారూ అభినందించారు.

## ఉపాధి హామీ పథకం కూలీల పనులు జేసీబీల అక్రమ వాటాల బిల్లులు



చౌదరి గూడెం మండలం పరిధిలో ని పీర్జాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో కొండయల రమేష్ అనే వ్యక్తి కూలీలతో కాకుండా జేసీబీ తో పనులు చేయించి బిల్లులు పంచుకుంటున్న వైనం పని చేయని వారికీ కూడా మాస్టర్ లో హాజీరు వేస్తున్నారు ఇలా చేయడం వలన రోజు పని చేసుకునే వారికీ నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ విషయం పై పైన వున్నా అధికారూ స్పందించవలసింది గా కోరుతున్నాము.

## ఇసుక డంపును ధ్వంసం చేసిన అధికారులు



దేవరకద్ర మండలంలోని వెంకటయపల్లి గ్రామ శివారులో గురువారం రోజు కొందరు వ్యక్తులు తయారుచేసిన ఫిల్టర్ ఇసుక డంపులను తాసిల్దార్ కృష్ణయ్య ప్రత్యేక అధికారులతో కలిసి జెసిబి తో ధ్వంసం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎవరైనా ఇసుకను తయారుచేసి విక్రయించడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్ మరియు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా పవన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . తదనంతరం కార్యకర్తలు పవన్ కుమార్ రెడ్డి మరియు కొండ ప్రశాంత్ రెడ్డికి కలిపి గజమాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు బిజెపి నాయకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ చిన్నారులకు అన్నప్రాసన




వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని గుంటి పల్లి గ్రామంలోనీ అంగన్వాడీ సెంటర్లలో పోషక మాసం వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఓ అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వెంకటన్న ఏఎన్ఎం అనిత చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి అయ్యమ్మ వరలక్ష్మి ఆశ వర్కర్లు భాగ్యమ్మ పాల్గొన్నారు.

## భూ భారతి పోర్టల్ ను పైలెట్ ప్రాజెక్టుగా లాంచ్

-ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు, అధికారులు



నారాయణపేట జిల్లా పరిధిలో మద్దూరు మండలంలో ఖాజీపూర్ గ్రామంలో భూభారతి పోర్టల్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని లాంచ్ చేయడం జరిగింది. కాబట్టి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి.పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, మద్దూర్ మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మద్దూర్ మండల అధ్యక్షులు నరసింహ రమేష్ రెడ్డి ,మాగనూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్,నారాయణపేట జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు %d% తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి అనుమానాస్పద మృతి కేసులో ట్రాన్స్ జెండర్, మరో వ్యక్తికి రిమాండ్

మల్దకల్ మండల కేంద్రంలో యువకుడి అనుమానాస్పద మృతి కేసుకు సంబంధించి ట్రాన్స్ జెండర్ తో పాటు మరొకరిని గురువారం రిమాండ్ చేసినట్లు మల్దకల్ ఎస్సై నందికర్ తెలిపారు. మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ ఐదు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతడి మృతిపై పలు అనుమానాలున్నాయని పేర్కొంటూ, ట్రాన్స్ జెండర్ శివానితో పాటు, మరో ముగ్గురిపై భార్య కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా విచారణ అనంతరం మల్దకల్ పోలీసులు నలుగురి పై కేసు నమోదు చేశారు. అనంతరం గురువారం ట్రాన్స్ జెండర్ శివాని, రాజు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ, త్వరలో మరో ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరుగుతుందని మల్దకల్ ఎస్సై తెలిపారు.

## సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

-పోలీస్ స్పెషల్ బృందం



మహబూబ్ నగర్ జిల్లా పట్టణ కేంద్రంలో పోలీస్ అధికారి జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, దేవరకద్ర అసిస్టెంట్ డైరెక్టర్ యశ్వంత్ రావు, మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రత్నం,స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు మండల వ్యవసాయ అధికారి మురళీధర్ లతో కూడిన ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. ఈ బృందం భూత్పూర్ మండల పరిధిలోని క్రింద పేర్కొన్న సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. 1. మా అగ్రి బయోటెక్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, పోతులమడుగు

2. సికోనేస్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, భూత్పూర్

3. సుదివ్య సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, భూత్పూర్

4. ఆద్యా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, భూత్పూర్

5. సాయి తేజ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, పోతులమడుగు

ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ యశ్వంత్ రావు మాట్లాడుతూ, "రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఎలాంటి అలసత్వం చోటు చేసుకోరాదు. అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా సీడ్ ప్రాసెసింగ్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాం,"అని పేర్కొన్నారు. విత్తన శుద్ధి, ప్యాకింగ్, గోదాముల నిర్వహణ వంటి అంశాల్లో పూర్తి సమీక్ష జరిపామని తెలిపారు.

## హత్య కేసులో నేరస్తునికి 10 సం.ల జైలు శిక్ష,10,000/- రూ. జరిమానా విధింపు

-జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్



నారాయణపేట్ జిల్లా పట్టణ కేంద్రంలో హత్య కేసులో నేరస్తునికి 10 సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధింపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన గోపి మల్లేష్ పై హత్య కేసులో నేరము నిరూపణ అయినందున నేరస్తునికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000/- వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు విలువరించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. మక్తల్ మండలంలోని పసుపుల గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు బి. నర్సింహులు అనే వ్యక్తి సొంత అక్క నింగమ్మ ను అదే గ్రామానికి చెందిన లక్ష్మప్ప అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేయగా వారికి ఇద్దరు కూతుర్లు రేణుక , శిరీష కలరు. మా అక్క 10 సం. క్రితం అనారోగ్య కారణాల వల్ల చనిపోయినందున రేణుకను జడ్చర్ల, ఆలూరు గ్రామానికి చెందిన గోపి మల్లేష్ వయస్సు 30. సం.లు చెందిన వ్యక్తికి నాలుగు సంవత్సరాల క్రితం రేణుక తో పెళ్లి చేసి ఇల్లరికం తెచ్చుకోవడం జరిగింది. నిందితుడు పొలం పనులు చేయడం లేదని మా బావ (లక్ష్మప్ప) తరచుగా మందలించేవాడని తేది: 14.07.2023 నాడు మా బావ గోపి మల్లేష్ రేణుక పొలం పనులకు కూలి వాళ్లతో వెళ్లగా అక్కడ చెట్టు కింద ఖాళీగా కూర్చున్న గోపి మల్లేష్ నీ ఆవులకు గడ్డి మేతగా వేయమని చెప్పినందున, నాకు మళ్ళీ పని చెప్తావా నేను నిన్ను చంపేస్తే నాకు ఎవరు ఎదురు చెప్పేవాళ్ళు ఉండారాని కట్టెతో తలపై బలంగా కొట్టగా అతడు అక్కడికక్కడే కింద పడగా వెంటనే ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో చనిపోవడం జరిగింది అని మా బావని కొట్టి చంపినందున గోపి మల్లేష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని 15.07.2023 నాడు మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై పర్వతాలు కేసు నమోదు చేయగా, సిఐ రామ్ లాల్ కేస్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా ప్రస్తుత ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,సీఐ రామ్ లాల్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్, సిడిఓ లు భీమ్ రాజ్, కబీర్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదన వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి పై విధంగా తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ అభినందిస్తూ త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## పశు కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు. గురువారం మానవపాడు మండలం లోని మానవపాడు నుండి చందాపూర్ వరకు రైతులకు ఉపయోగపడే రహదారి నిర్మాణ పనులు పరిశీలించి, గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆలంపూర్ మండలంలోని ర్యాలంలాడు గ్రామంలో పశు కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల నాణ్యతను సమీక్షించిన అధికారులు వేగవంతంగా సమయపాలనతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించి జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు కనీసం మీటర్ ఎత్తులో ఉండేలా అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అలంపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలి...లేబర్ డిమాండ్ పై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా మైక్రో ప్లాన్లు సిద్ధం చేసి, లేబర్ మొబిలైజేషన్కు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు అయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి,భాస్కర్,కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## "భూ భారతి చట్టం"పై ప్రజలకు అవగాహన కల్పించాలి

-ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగి లేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు




పరిగి నియోజకవర్గం పూడూరు మండలం కేంద్రంలోని రైతు వేదికలో పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టిఆర్అర్ మాట్లాడుతూగత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్ను రూపొందించారని విమర్శించారు. గతప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా గతంలో చిత్రీకరించారని అని అన్నారు. ఎన్నికల వేళ.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం తేవడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగాపరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ,మండలి విప్ మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జడ్చర్ల నియోజకవర్గం ప్రజలకు భూ భారతి పై అవగాహన సదస్సు

**-ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల నియోజకవర్గం కెంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం జడ్చర్ల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనే దానికి భూభారతి ముఖ్య ఉదాహరణ అని వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పరిపాలనలో ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ శాఖలో అనేక చిక్కులు ఏర్పడ్డాయని విమర్శించారు. అధికారులు భూ సమస్యలను పరిష్కరించడంలో ధరణి పోర్టల్ ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి రెవెన్యూ శాఖకు ప్రజలకు మధ్య సంబంధాలు లేకుండా చేశారని తెలిపారు. ప్రతిరోజు హైదరాబాద్ లోని నా నివాసానికి ఎంతోమంది భూ సమస్యలపై వస్తుంటారని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన భూ ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కి పంపించి వాటిని పరిశీలన చేయాలని కోరానని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మా యొక్క భూ




సమస్యలే పరిష్కారం కావడం లేదనీ, పేద ప్రజల భూ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.నేను కూడా భూభారతిలో నా యొక్క భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. భూభారతిపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అధికారులతో కలిసి వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజీ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల్, నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా 21-04-2025 నాడు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి అప్రెంటిషిప్ మేళా కు హైద్రాబాద్ నుండి వివిధ కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది. ఐ. టి. ఐ పాసైన అభ్యర్థులు (బాలుర మరియు బాలికలు ) వినియోగించుకోవలసినది గా ప్రభుత్వ ఐ. టి. ఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.%×% అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని తేదీ 21-04-2025 నాడు ఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల్ నందు హాజరు కాగలరని ప్రిన్సిపల్ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అప్రెంటిషిప్ మేళాకు సంబందించిన మరిన్ని వివరాల కొరకు 9110523925, 8341441763 సంప్రదించాలని తెలిపారు.

## ఉబ్బడితండా అంగన్వాడీ సెక్టార్ లో పోషక పక్షం అవగాహన వాయిస్ పోగ్రామ్

**-ఐసిడిఎస్ సూపర్ వేజర్ భాగ్యలక్ష్మి**



నారాయణపేట జిల్లా పరిదిలో కోయిల్ కోండా మండలం కోత్లాబాద్ సెక్టర్ లో మహబూబ్ నగర్ రూరల్ ప్రాజెక్టు సెక్టర్ ఉబ్బడి తండా జిపి వాయిస్ ప్రోగ్రాం గర్భిణికి ఆహ్వానం అనీమియా 1000 రోజుల ప్రాముఖ్యత హ్యాండ్ వాష్ లను నిర్వహించడం జరిగింది.ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి గ్రామ పంచాయతీ స్తాయిలో అంగన్వాడీ సెంటర్ లో పోషకాఆహరం పక్షం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలో గల గర్భిణీ స్త్రిలు బాలింతలు అంగన్వాడీ చిన్నారులకు మహిళా పోషకాహారం యొక్క విశిష్ట తను గురించి ప్రతేకంగా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అంగన్వాడీ పోషకా ఆహర కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గుడ్లు పంపు దినుసులు ఆకు కూరలు తీసుకోవాలి ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ యుపిఎస్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ వినోద.సోన్నమ్మ. తిరపతిబాయి.తులసమ్మ. అశలు.బాలింతలు తల్లులు బాలికలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ గండేడ్ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి

**-గండీడ్ మండలంలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి**



గండీడ్ మండల పరిధిలోని రుసుంపల్లి, చిన్నవార్వాల్, జిన్నారం, జక్లపల్లి, రంగారెడ్డిపల్లి, మన్సూర్ పల్లి, పగిడ్యాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు అనంత లక్ష్మారెడ్డి, కాజప్ప, మాజీ ఎంపీటీసీ వెంకట్ రామ్ రెడ్డి, ఏపీఎం బాలకృష్ణ, ఏఈవోలు శివలీల, సమత, గౌతమి నాయకులు ఆశిరెడ్డి, రవీందర్ రెడ్డి, శంకరయ్య, ఆంజనేయులు గౌడ్,భీమయ్య, యాదయ్య గౌడ్, తిమ్మారెడ్డి, తిరుపతయ్య, మోహన్ రెడ్డి, దస్తయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు మామిడి, బొప్పాయి తోటల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్**



ఫరూఖ్ నగర్ మండలం పరిదిలో దేవునిపల్లి గ్రామంలో అకాల వర్షాలకు, తీవ్ర గాలుల వల్ల 32 ఎకరాల కౌలు మామిడి రైతు శ్రీనివాస్ గౌడ్, 4 ఎకరాల బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య తోటలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సందర్శించి రైతుని పరామర్శించడం జరిగింది.అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మొన్న పడిన అకాల వర్షాలకు కౌలు రైతు శ్రీనివాస్ గౌడ్, బొప్పాయి తోట రైతు పసుల జంగయ్య ను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంప్లిమెంటేషన్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు తోటలను సందర్శించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.హార్టికల్చర్ ఆఫీసర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈయొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, చేగు సుధాకర్ అప్ప, అత్తాపురం మహేందర్ రెడ్డి, భాను, మహేందర్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు ఉన్నారు.

## ఉపాది హామి పథకం కూలీలకు ఆరువారాలైన కూలి డబ్బులు రాలే

**-సిపిఐ మండల కార్యదర్శి బాగాళ నరసింహా**

కొందుర్గు మండలం పరిధిలో మహాదేవపూర్ గ్రామంలో ఉపాధి హామి పథకం పనులను ఆయన పరిశీలించాడు ఈ సందర్భంగా అనంతరం సిపిఐ మండల కార్యదర్శి భాగాళ నరసింహ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఉపాధి హామి పథకం కూలీలకు సరైన కొలతలు చూయించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారు అధికారులని ఆయన మండిపడ్డారు క్యూబిక్ మీటర్ సరైన కొలతల విధంగా తీయాలి కానీ తీసిన తర్వాత తక్కుఉదని ఎక్కువఉదని దాని చరిచేయాలని పదేపదే అదే పనులు చేయిస్తుంటే కూలీలకు కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని ఆయన అన్నారు పనిచేయడానికి ఫారలు గడ్డపారలు పనిముట్లు లేకుండా సోంత పనిముట్లతో వాళు పనులు చేస్తున్నారని ప్రభుత్వం ఎందుకు పనిముట్లు సప్లై చేయడం లేదు సమాధానం చెప్పాలని మండిపడ్డారు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 700 ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని మంచినీళ్లు టెంటు వైద్య కిట్టు సౌకర్యాలు అన్ని కూడా కల్పించాలని వెంటనే పెండింగ్లో ఉన్న ఆరువారాల పెండింగ్ కూలి డబ్బులను వెంటనే కూలీల అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల ఎంపిడిఓ ఆఫీసు ముందు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నాయకులు కె వెంకటయ్య జంగయ్య యాదయ్య నర్సింహులు శీను కూలీలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో ఆటలా...?

- ప్రాణాలు పోకుండా సమస్యను పరిష్కరించాలి
- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న హెూర్డింగ్స్
- అనుమతులు లేని హెూర్డింగ్స్ తో పొంచి ఉన్న ముప్పు
- రెప్పపాటులోనే ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- రవాణా శాఖ ఆర్ అండ్ బి అధికారులు సింగరేణి అధికారులు స్పందించాలి
- అనుమతులు లేకుండానే హెూల్డింగ్స్ ఏర్పాట్లు
- దారి పొడవు ఉన్న అనుమతులు లేని హెూర్డింగ్స్ ను తొలగించాలి
- అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూటింగ్స్ పై చర్యలు తీసుకోవాలి


రుద్రంపూర్ నేషనల్ హైవే పార్క్ రోడ్డు

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెంబడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్న అనుమతులు లేని హెూర్డింగ్స్. చుంచుపల్లి మండల పరిధిలో రుద్రంపూర్ నేషనల్ హైవే రోడ్డులో అక్రమంగా పంచాయతీల అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చిన రీతిగా వారు హెూర్డింగ్స్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రాణాలు పోయాక ఓదార్చే ఏం లాభం. ముందస్తు గా పంచాయతీలలో రుసుము చెల్లించి అనుమతుల తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడెక్కడో హాస్పటల్ ప్రారంభోత్సవాలు అయితే అడ్వటైజ్మెంట్ మాత్రం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవేమీ పంచాయతీ మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదు. రుద్రంపూర్ త్రీ ఇంక్లైన్ 14 నెంబర్ లక్ష్మీదేవి పల్లి ఇలా ఎక్కడపడితే అక్కడ హెూర్డింగ్స్ సొంతగా ఏర్పాట్లు చేసుకున్నారు వాటి నిర్వాహకులు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు హెూర్డింగ్స్ చూస్తూ రెప్పపాటు లోనే ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ముదిరాజ్ భవనం వద్ద హెూర్డింగ్స్ ఏర్పాటు చేశారు. వీటికి అనుమతులు ఉన్నాయా వీటివల్ల ఎవరికి ఉపయోగం పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం రాకుండా గండి కొడుతున్నారు. మరి పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూర్చే ఇటువంటి వాటిపైన అధికారులు దృష్టి పెడితే బావుంటుంది. గతంలో పలు దినపత్రిక లో రెప్పపాటు లోనే ప్రమాదాలు అనే టైటిల్ తో ప్రచురించినప్పటికీ ఆనాడు వెంటనే స్పందించిన అధికారులు హడావుడి చేసినారు తప్ప పూర్తిగా నియంత్రించలేకపోయారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి హెూర్డింగ్స్ ను పూర్తిగా తొలగించి రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా హెూర్డింగ్స్ తొలగించి ప్రాణాలు కాపాడాలని కోరుతున్న ప్రజలు. వీటిపై సింగరేణి అధికారులు రవాణా శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ఏ ఒక్క ప్రాణము కోల్పోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

# ఖనిజాఅబివృది టిజీఎండీసీ పనితీరు పై సమిక్ష సమావేశం

**- సంస్థ చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

హైదరాబాద్ పట్టణ కెంద్రంలో శాసనసభ హాలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిజీఎండీసీ)పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శాసనసభ కమిటీ హాల్ లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ పనితీరుపై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు ఇతర సిబ్బంది తోపాటు రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ సెక్రెటరీ ఎన్ శ్రీధర్.తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ ఇతర సిబ్బంది తోపాటు తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవి పాల్గొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యవేషణ లోపంతో గతంలో



ఇసుక,మైనింగ్ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందనిపేర్కొన్నారు.గత బిఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వనరులను సామాన్యునికి అందకుండా చేసి కొందరి ఆదాయమును పెంచిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆదేశానుసారం దళారీ వ్యవస్థను నిర్మూలించి ఇసుకను సామాన్యునికి అందేటట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కృషి చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టే ప్రతి పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలానే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. సంస్థ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు.

# వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అదికారులతో సమిక్ష సమవేశం**

హైదరాబాద్ పట్టణ కెంద్రంలో కోకపేట్ క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోలు, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అధికారులు, నాయకులతో మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నిధులు మంజూరు చేయడం ఎమ్మెల్యేగా నా భాద్యత, గ్రామాలలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా నూతన బోర్లు వేయించాలని అధికారులను సూచించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పైప్ లైన్లు మరమత్తులు,అవసరమైన ప్రదేశాలలో నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేయాలి. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.జీన్ గుర్తీ గ్రామంలో శ్రీరాముల వారి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన స్థానిక నాయకులు,సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేసిన



గ్రామాలలో ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్దిదారులకు మొదటి విడతగా డబ్బులు మంజూరు అయినట్లుగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చిన అధికారులు. త్వరలో నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో నాయకుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రారంభించాలి ఎమ్మెల్యే. ముఖ్యంగా తాండూరు మున్సిపల్ పరిధిలో ఎస్ డిఎఫ్ పనులు త్వరగా ప్రారంభించేట్లు పంచాయతీరాజ్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించిన ఎమ్మెల్యే.

## బిజినెస్




**జూన్ త్రైమాసిక ఆదాయ అంచనా 3.5% తగ్గింపు**
**క్యూ4 లాభం రూ.3,569 కోట్లు**
**ఆదాయం రూ.22,504 కోట్లకు..**

న్యూఢిల్లీ: ఐటీ సేవల కంపెనీ విప్రో మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి రూ.3,569.6 కోట్ల ఏకీకృత నికర లాభం ఆర్జించింది. వార్షిక ప్రాతిపదికన ఇది 25.9 శాతం అధికం. ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగి రూ.22,504.2 కోట్లుగా నమోదైంది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంతో పోలిస్తే క్యూ4లో నికర లాభం 6.43 శాతం, ఆదా యం 0.83 శాతం పెరిగాయి. కాగా, క్యూ4లో ఒక్కో షేరుపై ఆర్జన (ఈపీఎస్) రూ.3.4గా ఉంది. క్యూ3తో పోలిస్తే ఇది 6.2 శాతం పెరగగా.. వార్షిక ప్రాతిపదికన 25.8 శాతం వృద్ధి నమోదైంది. గడిచిన త్రైమాసికంలో విప్రో ఐటీ సేవల ఆదాయం (స్థిర కరెన్సీ ఆధారిత) అమెరికన్ కరెన్సీలో 259.65 కోట్ల డాలర్లుగా నమోదైంది. క్యూ3తో పోలిస్తే ఇది 1.2 శాతం, వార్షిక ప్రాతిపదికన 2.3 శాతం తగ్గిం ది. క్యూ4లో నిర్వహణ లాభాల మార్జిన్ వార్షిక ప్రాతిపదికన 1.1 శాతం పెరిగి 17.5 శాతానికి చేరుకుంది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి విప్రో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 18.9 శాతం పెరిగి రూ.13,135.4 కోట్లకు చేరగా.. ఆదాయం మాత్రం 0.74 శాతం తగ్గి రూ.89,088.4 కోట్లకు పరిమితమైంది.

- గత కొన్ని త్రైమాసికాలుగా ఉద్యోగులను తగ్గించుకుంటూ వచ్చిన విప్రో.. క్యూ4లో నికరంగా 614 మందిని చేర్చుకుంది. క్యూ3లో 15.3 శాతంగా నమోదైన ఉద్యోగుల వలసల రేటు 15 శాతానికి తగ్గింది.
- మార్చి 31 నాటికి విప్రో ఉద్యోగుల మొత్తం సంఖ్య 2,33,346గా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఉన్న 2,32,614 మందితో పోలిస్తే గడిచిన ఏడాది కాలంలో ఉద్యోగుల సంఖ్య 732 పెరిగింది.
- మార్చి త్రైమాసికంలో కంపెనీ 395.5 కోట్ల డాలర్ల ఆర్డర్లను దక్కించుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 13.4 శాతం అధికం. అందులో బడా డీల్స్ మాత్రం 48.5 శాతం పెరిగి 176.3 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి మాత్రం ఆర్డర్లు 3.8 శాతం తగ్గి 1,430 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయి.
- ప్రాంగణ నియామకాల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక మేరకు 10,000 మంది వరకు ఫ్రెషర్లను నియమించుకున్నట్లు విప్రో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ (సీహెచ్ఆర్ఓ) సౌరభ్ గోవిల్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ ఫ్రెషర్ల నియామకాలు కొనసాగిస్తామన్నారు. ఈ సారి నిర్దిష్ట లక్ష్యమేమీ లేదని తెలిపారు. గతంలో లాగా ఆఫర్ లెటర్లు జారీ చేసి వారిని సంస్థలో చేర్చుకోవడాన్ని వాయిదా వేయకుండా అవసరమైన మేరకు నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు.
- ఈ జనవరి 17న ఒక్కో షేరుకు ప్రకటించిన రూ.6 మధ్యంతర డివిడెండ్‌నే 2024-25 ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌గా కూడా పరిగణించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**క్లయింట్లు ఆచితూచి..**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్‌తో ముగియనున్న తొలి త్రైమాసికంలో మాత్రం ఐటీ సేవల ఆదాయం 250.5-255.7 డాలర్లకు తగ్గవచ్చని కంపెనీ అంచనా వేసింది. 2024-25 క్యూ4తో పోలిస్తే ఆదాయం 1.5-3.5 శాతం వరకు తగ్గవచ్చని సంస్థ భావిస్తోంది. ట్రంప్ సుంకాల కారణంగా అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు పెరగడమే ఇందుకు కారణమని విప్రో సీఈఓ, ఎండీ శ్రీనివాస్ పల్లియా అన్నారు. "అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో క్లయింట్లు ఐటీ వ్యయాలపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నారు. నిలకడైన, లాభదాయక వృద్ధికి కట్టుబడి ఉంటూనే క్లయింట్లకు మరింత చేరువకావడంపై దృష్టిసారించాం" అన్నారు. ట్రంప్ సుంకాలు వాణిజ్య యుద్ధాలను తీవ్రతరం చేయడంతోపాటు అమెరికా ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టవచ్చన్న భయాలున్నాయి. ఈ పరిణామం అమెరికన్ కంపెనీల ఐటీ వ్యయ నిర్ణయాలపై ప్రభావం చూపవచ్చని, ఐటీ సేవలకు డిమాండ్ తగ్గవచ్చన్న అంచనాలున్నాయి. విప్రోకు అధిక ఆదాయం అమెరికా మార్కెట్ నుంచే సమకూరుతోంది.




ప్రపంచ వ్యాప్తంగా ఎప్పటికీ డిమాండ్ ఉండే వస్తువు ఏదైనా ఉంది అంటే.. అది కచ్చితంగా బంగారమే అని చెప్పాలి. పెట్టుబడి పెట్టాలనుకునే వారు.. ఎక్కువగా బంగారం వైపే మొగ్గుతూ ఉంటారు. ఇక, ఆడవాళ్లకు బంగారానికి ఉన్న అవినాభావసంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆడాళ్ల దగ్గర ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలి అనుకుంటారే తప్ప వద్దు అనరు. ఇండియన్ కల్చర్‌లో ఓ భాగం అయిన బంగారం ధరలు గత కొద్దిరోజుల నుంచి తగ్గుతూ వచ్చాయి. పసిడి ప్రియులు హమ్మయ్య అనుకునే లోపే మరో సారి పెరిగాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు బంగారం ధరలు కొద్దిగా పెరిగాయి.

**హైదరాబాద్‌లో బంగారం ధరలు ఇలా..**

నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88,150 రూపాయలు..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96,170 రూపాయలు.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 72,130 రూపాయలుగా ఉండింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96,180 రూపాయలు.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88,160 రూపాయలు..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 72,140 రూపాయలుగా ఉంది.

**వెండి ధరలు ఇలా..**

వెండి విషయానికి వస్తే.. హైదరాబాద్ నగరంలో ఒక గ్రాము వెండి ధర నిన్న 110 రూపాయలు ఉండింది. కేజీ వెండి ధర నిన్న 1,10,000 ఉండింది. ఈ రోజు వెండి ధర కూడా స్వల్పంగా పెరిగింది. ఒక గ్రాము వెండి ధరపై 10 పైసలు పెరిగి.. 110.10గా ఉంది. కేజీ వెండి పెరిగిన ధర చూసుకుంటే.. 100 రూపాయలుగా ఉంది. ఈ రోజు వెండి ధర 1,10,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. భవిష్యత్తులో బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.




దేశీయ స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. అన్ని రంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 78వేల మార్క్ ఎగువన ముగియగా.. నిఫ్టీ 24వేల పాయింట్లకు చేరువైంది. ఉదయం నష్టాల్లో మార్కెట్లు మొదలైనా.. ఆ తర్వాత కోలుకున్నాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లతో ర్యాలీ కొనసాగింది. క్రితం సెషన్ (77,044.29)తో పోలిస్తే సెన్సెక్స్ 76,968.02 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో ఈ క్రమంలో సెన్సెక్స్ 76,665.77 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి దూసుకెళ్లాయి. చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1,508.91 పాయింట్లు పెరిగి.. 78,553.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 414.45 పాయింట్లు పెరిగి.. 23,851.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,340 షేర్లు లాభపడగా.. 1,468 షేర్లు పతనమయ్యాయి. టెలికాం, పీఎస్‌యూ, బ్యాంక్, ఆయిల్, గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ లాభాలను ఆర్జించాయి. విప్రో, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి.

# చైనాపై 245 శాతం టారిఫ్.. !



- ♦ -అమెరికా బెదిరింపులకు భయపడేది లేదంటున్న డ్రాగన్
- ♦ మరో 100 శాతం సుంకాలు విధించిన అమెరికా
- ♦ ఇరు దేశాల మధ్య తీవ్రరూపం దాల్చిన వాణిజ్య యుద్ధం
- ♦ చర్చలకు ట్రంప్ ఆఫర్.. చైనాకు నూతన వాణిజ్య దూత

అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. పరస్పరం ప్రతీకార సుంకాలతో ఇరు దేశాలు తగ్గేదేలే అంటున్నాయి. తాజాగా చైనా నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై మరో 100 శాతం అదనపు సుంకాలు వచ్చిపడ్డాయి. ఈ మేరకు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారిక ఆదేశాలు జారీ చేసినట్టు వైట్‌హౌజ్ వర్గాలు బుధవారం ప్రకటించాయి. దీంతో చైనాపై సుంకాల భారం 245 శాతానికి చేర్చినట్టైంది. మంగళవారం రాత్రే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోగా.. అమెరికాకు చెందిన బోయింగ్ విమానాలను చైనాకు చెందిన ఏ విమానయాన సంస్థ తీసుకోవద్దని జిన్‌పిన్ సర్కారు హుకుం జారీ చేసిన నేపథ్యంలోనే ఈ సుంకాల పెంపు చోటుచేసుకున్నది.

ఆయా దేశాల సుంకాలతో దిగాలుపడిన అమెరికా ఆర్థిక వ్యవస్థకు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా.. ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రతీకార సుంకాలకు రెండు వారాల క్రితం తెరతీసిన విషయం తెలిసిందే. అయితే ఇంటా-బయట ఆందోళనలు చెలరేగడం, మదుపరుల భయాలతో స్టాక్-బాండ్ మార్కెట్లు భీకర నష్టాల్లోకి జారుకోవడంతో వెనక్కితగ్గిన ట్రంప్ సర్కారు.. 90 రోజులపాటు సుంకాల అమలును వాయిదా వేసింది. కానీ చైనాకు మాత్రం ఈ ఊరట దక్కలేదు. అమెరికా సుంకాలకు దీటుగా స్పందించడమే కారణం. ఇక భారత్‌సహా అనేక దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు ప్రయత్నిస్తుండగా, బంతి చైనా కోర్టులోనే ఉందని, ట్రేడ్ వార్‌కు ముగింపు పలకాలో.. వద్దో ఆ దేశమే తేల్చుకోవాలని ట్రంప్ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ట్రంప్ బెదిరింపులకు భయపడేది లేదని చైనా తెగేసి చెప్తున్నది. ఇప్పటికే చైనాలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై 125 శాతం సుంకాలను అమల్లోకి తెచ్చిన జిన్‌పిన్ సర్కారు.. ఎలక్ట్రానిక్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ప్రధాన ఖనిజాల ఎగుమతులకు బ్రేక్ వేసిన సంగతి విదితమే.

**చర్చల కోసం లీ..**

అమెరికాతో ట్రేడ్ వార్ తారస్థాయికి చేరిన నేపథ్యంలో ప్రపంచ దేశాల మద్దతు కోసం చైనా గట్టిగానే ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే కొత్త అంతర్జాతీయ వాణిజ్య దూతను జిన్‌పిన్ సర్కారు నియమించింది. లీ చెంగాంగ్‌ను తమ నూతన ఇంటర్నేషనల్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌గా బుధవారం చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే సుంకాల ప్రతిష్ఠంభనకు తెర దించేందుకు ట్రంప్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇది మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. పైగా 2020లో అప్పటి ట్రంప్ సర్కారుతో ఏర్పడ్డ ప్రతీకార సుంకాల పోరుకు స్వస్తి చెప్పేందుకు చైనా జరిపిన చర్చల్లో లీ పాల్గొనడం గమనార్హం. గతంలో ఈయన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనాకు అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు.

ఇక ఇప్పటికే అమెరికా సుంకాలపై చైనా డబ్ల్యూటీవోలోనూ పోరాడుతున్నది తెలిసిందే. అలాగే అధిక సుంకాలను ఎదుర్కొంటున్న యూరోపియన్ యూనియన్ (ఈయూ) తదితర దేశాల మద్దతు కోసమూ తీవ్రంగానే ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో చైనా జీడీపీ అంచనాలను మించి 5.4 శాతంగా నమోదైంది. టారిఫ్ వార్ నడుమ గ్లోబల్ మార్కెట్‌లో ఆ దేశ ఎకానమీపై ఏర్పడ్డ భయాలను ఈ గణాంకాలు తొలగించేస్తుండటం విశేషం.




వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇకపై ఉద్యోగులంతా తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మనీ కంట్రోల్ నివేదించింది. కరోనా మహమ్మారి కారణంగా 2019లో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించిన విషయం తెలిసిందే. ఇటీవలే మహమ్మారి తగ్గిపోవడంతో పలు సంస్థలు హైబ్రిడ్ పద్ధతిలో ఉద్యోగులను ఆఫీసులకు రప్పిస్తున్నాయి. ఇప్పుడు పూర్తిగా డబ్ల్యూఎఫ్‌హెచ్‌కు ముగింపు పలుకుతున్నాయి. ఈ క్రమంలో ఫ్లిప్‌కార్ట్ సైతం వర్క్‌ఫ్రమ్ హోమ్ పాలసీకి ముగింపు పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదట సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఆఫీసుకు రవాల్సిందిగా ఆదేశించింది. ఇప్పుడు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కార్యాలయాలకు రావాల్సిందేనని స్పష్టం చేసింది. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పని చేయాలని తెలిపింది.



# అల్లు అర్జున్ కి హీరోయిన్ల సమస్య?

పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేస్తాడా అనుకుంటే తమిళ దర్శకుడు అట్లీకే ఓటేశాడు. త్రివిక్రమ్ పేరు కూడా వినిపించింది కానీ అట్లీతో ప్రాజెక్ట్ ఉంటుందని ఈ మధ్య అధికారికంగానూ ప్రకటించారు. ఇక్కడివరకు బాగానే ఉంది. కాకపోతే హీరోయిన్లు ఎవరనే దగ్గర డిస్కషన్స్ జరుగుతున్నాయి. బన్నీ-అట్లీ సినిమాని ఇంటర్నేషనల్ లెవల్లో తీయబోతున్నారు. ఈ మేరకు అనౌన్స్ మెంట్ వీడియోలో దీని గురించి హింట్ ఇచ్చేశారు. కాబట్టి బన్నీకి సరిపోయే హీరోయిన్లని తీసుకోవాలి. ప్రస్తుతానికి తెలుగులో పెద్దగా ఆప్షన్స్ కనిపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపు చూస్తున్నారట. ఇప్పుడైతే జాన్వీ కపూర్, దిశా పటానీ పేర్లు వినిపిస్తున్నారు. వీళ్లు కన్ఫర్మా కాదా అనేది ఇంకా డిసైడ్ కాలేదు. కాకపోతే ఎవరి డేట్స్ అందుబాటులో ఉన్నాయనే దానిబట్టి హీరోయిన్లని తీసుకోవాలని అనుకుంటున్నారట. మొత్తంగా అ?ల్లు అర్జున్ సరసన ముగ్గురు భామలు కనిపించబోతున్నారని తెలుస్తోంది. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాలి.



## బాలే.. అస్సలు బాలేదు..

## ఎన్టీఆర్ ఎందుకు మరీ ఇంత సన్నగా అయ్యారు..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాత్ర కోసం తన బాడీని మార్చుకుంటారనే విషయం మనందరికి తెలిసిందే. ముందు బొద్దుగా కనిపించి ఆ తర్వాత సన్నబడ్డారు. కృష్ణవంశీ రూపొందించిన ఎమోషనల్ రివేంజ్ డ్రామా %-%రాఖీ%-% వరకు ఎన్టీఆర్ కాస్త లావుగానే ఉన్నారు. అయితే రాజమౌళితో సినిమా చేయాలంటే బరువు తగ్గాల్సిందేనని కండీషన్ పెట్టడంతో యమదొంగ చిత్రంలో చాలా స్లిమ్‌గా కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. రభస వరకు ఎన్టీఆర్ అదే బాడీని మెయింటైన్ చేస్తూ వచ్చారు. టెంపర్ నుండి కాస్త పెరగడం మొదు పెట్టారు.జనతాగ్యారేజ్ లో కొంత బొద్దుగా కనిపించిన ఎన్టీఆర్ ఆ తరువాత కొంత తగ్గినట్టు కనిపించారు. ఇక దేవరలో బాగానే ఉన్నారు. కాని ఆ తరువాత ఎన్టీఆర్ ఫిజిక్‌లో డ్రాస్టికల్ ఛేంజ్ కనిపించింది. ఇటీవల ఎన్టీఆర్ ఎప్పుడు కనిపించిన చాలా సన్నగా కనిపిస్తున్నారు. ఎందుకు ఎన్టీఆర్ ఇంత సన్నాగా మారాడు, జూనియర్ ముఖంలో మునుపటి గ్లో కనిపించడం లేదని, ఇలా తగ్గడం ప్రమాదకరం అని వాపోతున్నారు. ప్రశాంత్ నీల్ సినిమా కోసం ఇలా తగ్గాడా అని కొందరు ముచ్చటించుకుంటున్నారు. ఎన్టీఆర్ స్క్రీన్‌పై కనిపిస్తే ఓ సింహంలా ఉంటాడని, అలాంటి ఆయనని మరీ బక్కపలచకగా చూడలేకపోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.దీనిపై కళ్యాణ్ రామ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్.. అర్జున్ %ం/శీ% వైజయంతి మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్ననేపథ్యంలో ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు.. మీరేమైనా ట్రైనింగ్ ఇచ్చారా.. ? అని అడగ్గా.. ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. “ఎన్టీఆర్ ఓ సూపర్ స్టార్. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా స్టార్. నేషనల్ లెవల్ కు ఆయన స్థాయి చేరింది. దేశంలోనే టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. వాళ్లిద్దరికీ నేను సలహాలు ఇస్తానా..? నేను, తారక్ ఏం చేసినా సినిమా కోసమే..” అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమా కోసమే ఎన్టీఆర్ ఇలా మారాడేమో అని అందరు ముచ్చటించుకుంటున్నారు.



## పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారు. రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న పెద్ది సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో జరిగింది. ఈ షెడ్యూల్‌లో శివరాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ?అమెరికాలో క్యాన్సర్ చికిత్స చేయించుకుని కోలుకున్న తర్వాత షూటింగ్‌కు హాజరయ్యారు. అయితే తెలుగులో మాత్రమే కాకుండా కన్నడలోనూ పలు సినిమాల్లో నటిస్తున్నారాయన. కన్నడ ?స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి నటిస్తోన్న 45 మూవీలో శివరాజ్ కుమార్ కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్ శివుడిగా, ఉపేంద్ర యముడిగా, రాజ్ బి శెట్టి మార్కండేయగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సమావేశంలో ఉపేంద్రతో పాటు శివరాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ పెద్ది సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ‘రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం 2 రోజులు షూట్ చేశా. ఆ రెండు రోజులు చాలా సరదాగా అనిపించింది. తొలిసారి తెలుగులో మాట్లాడా. డైరెక్టర్ చాలా గుడ్ పర్సన్. నా షాట్‌ను ఆయన అభినందించారు. రామ్ చరణ్ బిహేవియర్ వెరీ గుడ్. ఈ సినిమాలో తొలిసారిగా తెలుగులో డైలాగ్ చెప్పాను. పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్. బుచ్చిబాబు స్క్రిప్ట్ చాలా నచ్చింది. నాకు కీమో థెరపీ కంప్లీట్ చేసిన 4 రోజులకే మళ్లీ షూటింగ్ మొదలుపెట్టాను.. టీమ్ అందరూ ఇచ్చిన సపోర్ట్ తోనే షూట్ చేయగలిగాను’ అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో బెంగళూరు కప్ ?కొట్టాలని కోరుకుంటున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఈ సాలా కప్ నమ్దే అని శివరాజ్ కుమార్ తన మద్దతు ప్రకటించారు. ఆర్సీబీకి కూడా ఒక్కసారి కప్ కొట్టే ఛాన్స్ ఇవ్వండని కోరారు.

## ఆ అమ్మాయిని కలిసేందుకు వైజాగ్ వచ్చేవాడిని..

## హీరో నాని స్టన్నింగ్ కామెంట్స్



నేచురల్ స్టార్ నాని నిర్మాతగా, హీరోగా అదరగొడుతున్నాడు. ఆయన లీడ్ రోల్‌లో హిట్ 3 అనే చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్ సోమవారం రిలీజ్ కాగా, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ నాని తన పర్సనల్ సీక్రెట్స్ బయటపెట్టారు. ‘హిట్– 3’ సినిమా ట్రైలర్? లాంచ్ ఈవెంట్ విశాఖపట్టణం నగరంలో జరగగా, ఈ సందర్భంగా విశాఖతో తనకి ఉన్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. నా పెళ్లికి ముందు దాదాపు 15 ఏళ్ల కిందట ఇక్కడికి ఓ అమ్మాయిని కలవడానికి వచ్చేవాడని. తర్వాత ఆ అమ్మాయినే పెళ్లి చేసుకున్నాను. అలా నాకు వైజాగ్?తో స్పెషల్ బాండ్? ఏర్పడింది. అప్పుడైనా, ఇప్పుడైనా వైజాగ్?కు వచ్చింది ప్రేమ కోసమే. వేరే ఎక్కడికి వెళ్లినా నన్ను వాళ్లు అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ, వైజాగ్ వచ్చినప్పుడు మాత్రం అల్లుడిలాగే చూస్తారు అంటూ నాని తన భార్య, వైజాగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక హిట్ 3 చిత్రం బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రం కాగా, ఈ సినిమాకి నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించారు.

## తన సోయగాలతో ఊరిస్తున్న రుక్మిణి వసంత్

